RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 78 పేజీలు: 08 మంగళవారం02 సెప్టెంబర్2025



## బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించండి

ప్రజా గొంతుక డెస్క్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు శాసనసభ ఆమోదించిన బిల్లుకు ఆమోదముద్ర వేయాలని అఖిలపక్ష నేతలు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కోరారు. బీసీలకు 42 శాతం కల్పించేందుకుగాను స్థానిక సంస్థల్లో 50 శాతంగా ఉన్న రిజర్వేషన్ల పరిమితిని తొలగించేందుకు పంచాయతీరాజ్ చట్టం-2018లోని సెక్షన్ 285(ఏ)ను సవరించినట్లు తెలిపారు. ఈ మేరకు అధికార కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో అఖిలపక్ష నేతలు రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిశారు. వీరిలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, సీపీఐ జాతీయ నేత కె.నారాయణ, ఆ పార్టీ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతోపాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కె.పి.వివేకానందగౌడ్ కూడా ఉన్నారు.

## ప్రతీకార రాజకీయం చేస్తున్న కాంగ్రెస్..

ప్రజా గొంతుక డెస్క్ సీబీఐ విచారణ ప్రకటన వెలువడిన వెంటనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటుగా స్పందించారు. తన ట్విట్టర్ (ఇప్పుడు ఎక్స్) ఖాతా ద్వారా ఆయన ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి 'తెలంగాణ కరెన్సీ మేనేజర్ (సీఎం)' అంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. అంతేకాకుండా, కాంగ్రెస్ పార్టీ నిజమైన అభివృద్ధి కోసం కృషి చేయకుండా, ప్రతీకార రాజకీయాలు చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఆయన అభిప్రాయం ప్రకారం, సీబీఐ విచారణతో ఎలాంటి నిజం బయటపడదు, ఇది కేవలం ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం మాత్రమేనని అన్నారు.అంతేకాకుండా.. గతంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సీబీఐని 'విపక్ష పార్టీలను నాశనం చేసే సెల్'గా అభివర్ణించారని గుర్తు చేస్తూ.. 'మిస్టర్ గాంధీ, మీ ముఖ్యమంత్రి ఏం చేస్తున్నారో మీకు తెలుసా?' అని ప్రశ్నించారు. గతంలో దర్యాప్తు సంస్థలను బీజేపీ దుర్వినియోగం చేస్తోందని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల స్క్రీన్‌షాట్‌ను కూడా కేటీఆర్ జత చేశారు.





## బిఆర్ఎస్ పని అయిపోయినట్లే

ప్రజా గొంతుక డెస్క్ భారత రాష్ట్రసమితి పని అయిపోయినట్లేనని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై ఆయన స్పందించారు.కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేయకపోతే హరీశ్‌రావు ఊరుకోరని, వేరే పార్టీ పెట్టుకుంటారని వ్యాఖ్యానించారు.

## సీపీఎస్ రద్దు హామీని నిలబెట్టుకోవాలి

ప్రజా గొంతుక డెస్క్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సీపీఎస్) రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని అఖిల భారత ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి చగన్‌లాల్ రోజ్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్త పెన్షన్ విధానం అమల్లోకి వచ్చిన సెప్టెంబరు 1ని ఉపాధ్యాయులు పెన్షన్ విద్రోహ దినంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన భారీ ధర్నాకు పలు జిల్లాల నుంచి వేలాదిగా ఉపాధ్యాయులు తరలివ చ్చి నల్ల దుస్తులు ధరించి నిరసన వ్యక్తం చేశారు.



## ఒకే సాఫ్ట్‌వేర్ ద్వారా రెవెన్యూ సేవలు



ప్రజా గొంతుక డెస్క్ రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలను అనుసంధానం చేస్తూ త్వరలో ఒకే సాఫ్ట్‌వేర్‌ను తీసుకొస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.భూభారతి పోర్టల్‌లో సర్వే మ్యాప్ లింక్ చేసేలా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.

## ధైర్యంగా ఉండండి... అండగా నిలుస్తా



ప్రజా గొంతుక డెస్క్ పులివెందులలోని క్యాంపు కార్యాలయానికి చేరుకున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కూటమి ప్రభుత్వంలో పడుతున్న బాధలు, సమస్యలను ప్రజలు వివరించారు. ప్రజల బాధలు, కష్టాలు, సమస్యలు వింటూ 'నేనున్నాను...' అంటూ భరోసా ఇవ్వడంతోపాటు ధైర్యాన్ని నింపారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించి, యోగక్షేమాలు తెలుసుకుని, వారి సమస్యలు ఓపిగ్గా విని, వారికి వెన్నుదన్నుగా ఉంటానని మాటిచ్చారు. కూటమి ప్రభుత్వం చాలా దారుణంగా వ్యవహరిస్తోందని, అరాచక పాలన సాగిస్తోందని, అకారణంగా దాడులు చేస్తున్నారని పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వద్ద వాపోయారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం02 సెప్టెంబర్2025

## హైదరాబాద్ ఇందిరా పార్క్ లో సీపీఎస్ రద్దు ధర్నా

బల్మూర్ పీఆర్‌టీయూ సభ్యుల భారీ పాల్గొనడం ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఇందిరా పార్క్ వద్ద జరుగుతున్న ధర్నాలో బల్మూర్ పీఆర్‌టీయూ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కె. లక్ష్మణ్ మాట్లాడుతూ సీపీఎస్ ఉద్యోగులకు శాపమని, ప్రభుత్వం వెంటనే పాత



పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎం. తాహెర్ పాషా, నారాయణ, జిల్లా నాయకులు రుపుల నాయక్, ఎం. రజాక్, శేఖర్, బాలు, ఆనంద్, రాంచంద్రం, హరియా మండల కార్యదర్శి శ్రీను, అలాగే నాయకులు లాలు, మహేష్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథులనిదర్శించుకున్న శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 01( ప్రజా గొంతుక )వినాయక చవితి ఉత్సవాల భాగంగా సోమవారం పటాన్ చెరువు నియోజకవర్గం జిన్నారం మండలం కాజిపల్లిలోని అసోసియేషన్ సభ్యులు వారు ఏర్పాటు చేసిన గణనాథుని దర్శించుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్



నాయకులు శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా వారు మండపాలలో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి మాట్లాడుతూ...ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆకుల నవీన్, గద్దె నరసింహ, నాయకులు వినోద్ గౌడ్, షామీర్పేట్ రంగయ్య, సురేష్, స్థానిక నాయకులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిద్రమత్తు వీడిని మధిర మున్సిపల్ అధికారులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుఎన్నిసార్లు విన్నవించుకున్న స్పందించనీ మున్సిపల్ అధికారులు.మధిర పట్టణంలోనే ఎన్జీవోస్ మొదటి బజార్లో డ్రైనేజీ కోసం రోడ్డు మధ్యలో త్రవ్వివాటిని పూడ్చిన విచ్చలవిడిగా బురద పేరుకొనిపోతూ ఉన్నది వర్షాలు రావడం ద్వారా ఆ



మట్టి మొత్తం కూడా పేరుకొని పోయి ఎక్కడ నీళ్లు అక్కడ నిలిచిపోవడం ద్వారా వాహనదారులకు బాటసారిలకు చాలా ఇబ్బందికరంగా ఉన్నది ఈ మురికి నీటి ద్వారా పందులు బెడద ఎక్కువగా ఉంటుంది దోమల బెడదతో అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారు ఆఇబ్బందులతో ప్రజలు అనేక రోగాలకు బారిన పడుతూ ఉన్నారు. కాబట్టి దీనికి సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి ఈ యొక్క రహదారిని బాగు చేయించవలసిందిగా ఎన్జీవో మొదటి బజారు వాసులు అధికారులకు విన్నవించుకుంటున్నారు చాలామంది ప్రజలు వాహనదారులు క్రిందబడి అనేక దెబ్బలు తగిలి అనేక రకాలుగా బాధలు పడుతున్నారు ప్రజల యొక్క బాధలను ఆలకించి సంబంధిత అధికారులు తక్షణమే దీనిపైన చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## ప్రశాంత వాతావరణంలో నిమర్జనాలు జరపాలి...

ప్రజాగొంతుక (పాపన్నపేటసెప్టెంబర్ 01)ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమర్జనాలు జరపాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...ప్రస్తుతం చెరువులు, కంటలు నిండుగా ఉన్నందునా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ చిన్నపిల్లలను చెరువులు, కుంటలు వద్దకు తీసుకువెళ్లవద్దన్నారు.నిమజ్జనం చేసే సమయంలో చెరువులు, కుంటల్లో లోతుగా ఉన్న ప్రదేశాలకు వెళ్లవద్దన్నారు.కండీషన్ లో ఉన్న వాహనాలను మాత్రమే నిమర్జనాలకు వినియోగించాలన్నారు.అనుభవజ్ఞులైన, లైసెన్స్ పొందిన డ్రైవర్లతో వాహనం నడిపించాలని సూచించారు.డీజే సౌండ్లకు అనుమతి లేదన్నారు.నిబంధనలు పాటిస్తూ



చీకటి పడేలోపు ప్రశాంతంగా గణేష్ శోభాయాత్ర, నిమర్జనం నిర్వహించాలన్నారు.









## హైస్కూల్ కు మైక్ సెట్ వితరణ చేసిన కుంచెం కృష్ణారావు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు జిల్లా పరిషత్ ఎస్ సి కాలనీ హైస్కూల్ మధిరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఎల్ ఆర్ సి ఎస్) సభ్యులు కుంచం కృష్ణారావు సౌజన్యంతో దాతలు కొత్తూరి రాజేష్ భార్గవి దంపతులు మహబూబాబాద్ (యూ ఎస్ ఏ) ఆర్థిక సహకారంతో పదివేల రూపాయల (10,000/) విలువగల మైక్ సెట్ ను (డీజే) హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విజయ శ్రీకి అందించి బహుకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మధిర సేవాసమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారు గుండ్ల వెంకట లక్ష్మీ నరసింహమూర్తి, ప్రధాన కార్యదర్శి కాజా చక్రధరరావు,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం అధ్యక్షులు కపిలవాయి జగన్ మోహన్ రావు, శ్రీ వేణుగోపాలస్వామి గీతా మందిరం అధ్యక్షులు గోందెల సూర్యప్రకాశరావు వాసవి క్లబ్ సీఎంఆర్ జిల్లా ఇన్చార్జి ఇరుకుల్ల సురేష్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు



### ప్రజా గొంతుక న్యూస్ తో, కదలిన, అధికార యంత్రాంగం.

## ప్రమాదాలు జరగకుండా రింగ్ రోడ్డు

### మరమ్మత్తులు చేపిస్తామన్న,అధికారులు : సత్తుపల్లి సెప్టెంబర్ 1

,ప్రజా గొంతుక న్యూస్ : తల్లాడ,రింగ్ రోడ్డు మరమత్తులు చేయిస్తాం:మండలాధికారులు.ఖమ్మంజిల్లా తల్లాడ పట్టణంలో రింగ్ రోడ్ సెంటర్ లో వర్షాకాలం వర్షాలు కురుస్తున్నప్పుడల్లా నీళ్లు రింగ్ రోడ్డు మధ్యలో ఆగి ఎక్కువ గుంతలు పడటం వల్ల భారీగా ఈ ప్రాంతం నుంచి తిరిగే వాహనదారులు ప్రజలు చాలా ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది. అదేవిధంగా రాత్రి సమయంలో వాహనదారులకు గుంతలు కనిపించకపోవడం వల్ల చాలా ప్రమాదాలు ముంచుకు వస్తున్నాయి.సోమవారం తల్లాడ రింగ్ రోడ్డు ప్రాంతాన్ని ఉన్నత అధికారులు పరీక్షించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలోనే రింగ్ రోడ్డు ప్రాంతంలో రోడ్డు మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని వాహనదారులకు మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తల్లాడ తహశీల్దార్,ఎండిఓ, ఏఈ,పంచాయతీ ఈవో, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్,ఖమ్మంజిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు కటికి కిరణ్ కుమార్,బొడ్డు వెంకటేశ్వరరావు,చింటూ, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## పూజ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మానస నాని, ఘనంగా శాలువతో సన్మానించిన గణేష్ ఉత్సవ కమిటీ భక్తులు:సత్తుపల్లి సెప్టెంబర్ 31,

ప్రజా గొంతుక న్యూస్ :సత్తుపల్లి మండలం,సత్యనారాయపురం గ్రామం లో గణేష్ ఉత్సవ కామెటీ వారి ఆహ్వానం మెరకు గణనాథుడు పూజ కార్యక్రమం లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు. అనంతరం అన్నదాన కార్యక్రమం లో, పాల్గొన్నారు. ఈ సందర్భంగా,మానస నాని మాట్లాడుతూ, వినాయక సమితి నుండి రోజు భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రతిరోజు పూలు పండ్లు నైవేద్యాలతో భక్తి,శ్రద్ధలతో ఆ గణనాథుని పూజిస్తున్నారు.గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో, చల్లగా ఉండాలని, కోరారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలన్నారు. పర్యావరణానికి పరిరక్షణకు





మట్టి గణపతిని ప్రతిష్టించాలని సూచనలు ఇచ్చారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, విఘ్నేశ్వరుని,అనుగ్రహం ప్రతి ఒక్కరికి ఉండాలని, ఆకాంక్షించారు. స్వామివారి,ఆశీస్సులు ప్రతి ఒక్కరూ, పొందాలని పేర్కొన్నారు. భక్తులందరూ, విఘ్నేశ్వరుని, ఆశీస్సులతో, గ్రామ ప్రజలు సుఖ సంతోషంతో, చల్లగా ఉండాలని కోరారు. పాడిపంటలు బాగా పండాలని,స్వామివారి యొక్క ఆశీస్సులు అనుగ్రహం ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని,కోరారు.స్థానిక గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో, తీర్థప్రసాదాలు అందజేశారు. మరియు గ్రామంలో ఉన్న భక్తులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో, మానస నానిని, ఘనంగా శాలువాతో, సత్కరించి, కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు, పెద్దలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట మండలం ల కేంద్రంలో మరణించిన వారి కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 01 సెప్టెంబర్ 2025. 1) లిచెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన అంద్రా రాంరెడ్డి తల్లిగారు అంద్రా లచ్చమ్మ గారు ఈరోజు మరణించగా, వారి బౌద్ధకాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. 2) చెన్నారావుపేట మండల%శీ% భాపునగర్ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కొర్రా లచ్యా తల్లి గారు కొర్రా సాంక్రి గారు మరణించగా, వారియొక్క భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు,మాజీ ఎంపీపీ,మాజీ జెడ్పీ కో ఆప్షన్ మెంబర్,సొసైటీ డైరెక్టర్, మండల అధికార ప్రతినిధి,ఉపాధ్యక్షులు,















మాజీ సర్పంచ్,గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు పాల్గొన్నారు..

## కాళేశ్వరము పై కాంగ్రెస్ చేస్తున్న కుట్రలకు నిరసనగా ధర్నా, రాస్తారోకో, నిరసన కార్యక్రమాలు - పెద్ది సుదర్శన్ రెడ్డి.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 01 సెప్టెంబర్ 2025.బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపుమేరకు ,కాళేశ్వరం పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా , తేదీ 02- 09- 2025 రోజున నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో, ధర్నా, రాస్తారోకో , నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి.కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం పైన కుట్ర చేస్తున్నదని, తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి నదీ జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ కుట్ర చేస్తున్నారని,బీజేపీ-కాంగ్రెస్ కలిసి చేస్తున్న ఈ కుట్రలను ఎదుర్కోవాలని, ఇది కేసీఆర్ పై చేస్తున్న కుట్ర మాత్రమే కాదని, తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి, కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే జరుగుతున్నదని,సీబీఐ కి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసేయడమేనని, నిన్నటిదాకా సీబీఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చాడని,దీని వెనుక ఉన్న శక్తులు వాటి ఉద్దేశాలు ఏమిటో ప్రజలకు తెలియజెప్పాలని,ఇది ఖచ్చితంగా కాంగ్రెస్ ,బీజేపీ ఆడుతున్న నాటకమని,కాంగ్రెస్ పార్టీ సీబీఐకి ఇచ్చినా, ఏ ఏజెన్సీకి ఇచ్చినా, భయపడేది లేదని,కేంద్రంతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ఎదుర్కొంటామని,బెదిరింపులు, కేసులు మా పార్టీకి కొత్తేమీ కాదని,తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్ని పోరాటాలైన, త్యాగాలైనా చేస్తామని వివరించారు.



# రైతులకు యూరియా పంపేది కేంద్రమే : ఎర్రోళ్ల జగన్

కాంగ్రెస్‌పై విమర్శలు చేసి తప్పుదోవ పట్టిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు కెసిఆర్ కాలంలో యూరియా కోసం క్యూలలో అలమటించిన రైతులు గుర్తొచ్చుకోవాలిరైతుల పక్షాన కట్టుబడి పనిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి %–% షాద్‌నగర్ కాంగ్రెస్ ఎస్సీ నాయకుడు



షాద్‌నగర్, సెప్టెంబర్ 1(ప్రజా గొంతుక) రైతులకు యూరియా సరఫరా బాధ్యత పూర్తిగా కేంద్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లడం తగదని షాద్‌నగర్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకుడు ఎర్రోళ్ల జగన్ హెచ్చరించారు.“బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వయంగా మీడియా ముందే యూరియా సరఫరా కేంద్రం నుంచే జరుగుతుందని చెబుతున్నారు. అలాంటప్పుడు బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుపట్టడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే” అని ఎర్రోళ్ల జగన్ మండిపడ్డారు.రైతులకు ఎరువులు ఎలా సరఫరా అవుతాయో, రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర ఏంటో తెలుసుకొని మాట్లాడాలని సూచించారు. “వాస్తవాలు తెలియకుండా ఆరోపణలు చేయడం రాజకీయ దురుద్దేశమే” అని ఆయన స్పష్టం చేశారు.కెసిఆర్ పాలనలో రైతులు ఎరువుల కోసం ఎదుర్కొన్న కష్టాలను గుర్తుచేసిన ఆయన %–% “ఆ రోజుల్లో ఉదయం ఆరు గంటల నుంచే ఎర్రటండలో చెప్పులు, టవాలు పెట్టి రైతులు లైన్లలో నిలబడి యూరియా కోసం అలమటించారు. ఆ గోసను మరిచిపోయి నేడు కాంగ్రెస్‌పై ఆరోపణలు చేయడం దారుణం” అన్నారు.ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి, యూరియా వంటి ఎరువులు సమయానికి అందేలా నిరంతరం కృషి చేస్తున్నారని ఎర్రోళ్ల జగన్ తెలిపారు. “రైతుల కష్టాలు తగ్గించి, వారిని రక్షించడం కాంగ్రెస్ ప్రభుత్వ అసలు లక్ష్యం” అని ఆయన పునరుద్ఘాటించారు.

# పోలీస్ వారి నిబంధనలు పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో, నిమజ్జనాలు జరపాలి. సీఐ, శ్రీహరి.




సత్తుపల్లి,ప్టెంబర్ 01, ప్రజా గొంతుక న్యూస్ :ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమర్జనాలు జరపాలని,అన్నారు. సీఐ,శ్రీహరి మాట్లాడుతూ, సత్తుపల్లి పిఎస్ పరిధిలో ఉన్న ప్రజలందరికీ వినాయక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ ఆపరమితంగా ఉండాలని, పర్యావరణ దృష్టిలో పెట్టుకోవాలని మట్టి విగ్రహాలను ఎంచుకోవాలని ఎలాంటి అనుచిత సంఘటన జరగకుండా జాగ్రత్తలు వహిస్తూ పోలీసు వారికి సహకరించాలని తెలియజేశారు. ప్రతిరోజు మండపాలు దగ్గర, ఇద్దరూ, లేక ముగ్గురు ఉండేటట్లు చూసుకోవాలన్నారు. ప్రస్తుతం చెరువులు, కంటలు నిండుగా ఉన్నందునా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ చిన్నపిల్లలను చెరువులు, కుంటలు వద్దకు తీసుకువెళ్లవద్దన్నారు.నిమజ్జనం చేసే సమయంలో చెరువులు, కుంటల్లో లోతుగా ఉన్న ప్రదేశాలకు వెళ్లవద్దన్నారు.కండీషన్ లో ఉన్న వాహనాలను మాత్రమే నిమర్జనాలకు వినియోగించాలన్నారు.అనుభవజ్ఞులైన, లైసెన్స్ పొందిన డ్రైవర్లతో వాహనం నడిపించాలని సూచించారు. ఎలక్ట్రాసిటీ,డీజే సౌండ్లకు, రాత్రి 10 గంటలు,దాటిన తర్వాత అనుమతి లేదన్నారు. ప్రాణనాష్టం ఆస్తి నష్టం జరగకుండా చూడాలన్నారు. పోలీసు వారి నిబంధనలు పాటిస్తూ, చీకటి పడేలోపు ప్రశాంతంగా గణేష్ శోభాయాత్ర, నిమర్జనం నిర్వహించాలన్నారు.

# విజయవంతమైన పి డి ఎస్ యూ రాష్ట్ర విద్య, వైజ్ఞానిక,రాజకీయశిక్షణతరగతులు.







ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల పట్టణం సోమవారం పి డి ఎస్ యూ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు ఆగస్టు30,31 తేదీలలో మార్క్స్ భవన్ లో రెండు రోజులపాటు పొలిటికల్ క్లాసులు నిర్వహించి నేటితో ముగిసినయి .ఈ సందర్భంగా పీ డీ ఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. శ్రీకాంత్ మాట్లాడుతూ. ఈ శిక్షణ తరగతులకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ శిక్షణ తరగతులు ప్రొఫెసర్లు బోధించడం జరిగింది.వారు మాట్లాడుతూ విద్యారంగంలో ప్రభుత్వం తీసుకొస్తున్న మార్పులను ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేయడంలో విఫలం అయిందని.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని అన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసి విద్యార్థులకు న్యాయమైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు.ముగింపు సందర్భంగా భవిష్యత్తు కార్యచరణ రూపొందించుకొని ఉద్యమాలను నిర్మించుకోవాలని అన్నారు.నూతన జాతీయ విద్యా విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి.విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్మెంట్, స్కాలర్షిప్ 8500 కోట్లు తక్షణమే విడుదల చేయాలి.హాస్టల్ విద్యార్థులకు సొంత భవనాలు నిర్మించి, ధరలకు కాస్మోటిక్ చార్జీలు పెంచాలి.బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థుల పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి.కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా అధ్యక్షుడు రెడ్డి చరణ్, ఉపాధ్యక్షులు పి. సికిందర్,రాజ్ కుమార్, సహాయ కార్యదర్శి టి. రాహుల్,జిల్లా నాయకులు కార్తీక్, గీత, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, పట్టాలు మాకు ఇప్పించండి అని లబ్ధిదారుల ఆవేదన..



తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక ప్రతినిధి అక్కరాజుపల్లి గ్రామం లోనే 2022 సంవత్సరం లో గ్రామ సభ నిర్వహించి అప్పటి ఎమ్మెల్యే శ్రీ ముత్తిరెడ్డి ఆధ్వర్యంలోనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక పూర్తయింది. అయితే ఆ సమయంలో ఎమ్మెల్యే టికెట్ విషయంలో ఏర్పడిన గందరగోళం కారణంగా పట్టాల పంపిణీ వాయిదా పడింది.ఈ మూడు సంవత్సరాల వ్యవధిలో లబ్ధిదారులు పట్టాల కోసం చాలా ఇబ్బందికి గురి అయ్యారు ఊరిలోకి ఎంత మంది ప్రజా ప్రతినిధులకు ఎన్ని విన్నపాలు తెలిపిన ఎవరు పట్టించుకోలేదుతరువాత లబ్ధిదారులు కలెక్టర్ ని కలిసి తమ సమస్య వివరించగా, కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఈ శనివారం పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.అయితే ఆ సమయంలో గ్రామానికి చెందిన భోగం శ్రీను (మాజీ సర్పంచ్ బావ) కావాలనే అడ్డంకులు సృష్టించారు. ఆయన మునుపటి లబ్ధిదారుల ఎంపికను పట్టించుకోకుండా, 15 నెంబర్ గది తన పేరుతో మార్చుకోవాలని ఒత్తిడి చేయడంతో ఎమ్మార్వో కార్యాలయంలో గొడవకు దిగారు.దీని వలన వాస్తవ లబ్ధిదారులు తమకు రావలసిన పట్టాలను పొందలేక తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఇప్పటికే రెండు సంవత్సరాల క్రితం ఎంపిక పూర్తి అయినప్పటికీ, ఇలా అడ్డంకులు సృష్టించడం పేదల కలలను కూల్చినట్లే. 2022లో ఎంపికైన వారికే హక్కుగా పట్టాలు ఇవ్వాలి. అనవసరమైన రాజకీయ జోక్యాలను అడ్డుకోవాలి. మా పేదల ఆశయాలను గౌరవించి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అందజేయాలి.”

# కేటీఆర్ భద్రాచలం నియోజకవర్గ పర్యటన విజయవంతం చేద్దాం





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల కన్వీనర్ దొడ్డి తాతారావు గారు మాట్లాడుతూ ఈనెల 11 వ తారీకు నాడు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు (కేటీఆర్) భద్రాచలం నియోజకవర్గ పర్యటనను విజయవంతం చేయవలసిందిగా కోరారు.రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అతి త్వరలో భద్రాచలం నియోజకవర్గం లో ఉప ఎన్నిక రాబోతోంది ఉప ఎన్నిక లో మన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని భద్రాచలం లో మళ్లీ గులాబి జెండాను ఎగురవేయాలి.అని కార్యకర్తలను కోరారు కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి ప్రజ వెతిరేకత పరిపాలన చేస్తుంది నిరుద్యోగులను మోసం చేసింది మహిళలను మోసం చేసింది ఉద్యోగులను మోసం చేసింది. రైతులను గోరంగా మోసం చేసింది ఆకరికి యూరియా కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉంది కాంగ్రెసు ప్రభుత్వం ఏమీ చేయలేని ప్రభుత్వం కాళేశ్వరం ప్రోజెక్ట్ పై అబద్ధాలు చెప్పి బూతద్దం లో చూపిస్తున్నారు. ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు తెలియజేలని కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ ఐనవోలు పవన్ కుమార్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్ గొర్ల రాజబాబు ఏనాటి జనార్ధన్ దినసరపు భాస్కర్ రెడ్డి పంజా రాజు డివిజన్ యూత్ నాయకులు కాకి అనిల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుంభతిని రాము ఎస్టీ సెల్ అధ్యక్షులు తుర్రం రవి మహిళా ఉపాధ్యక్షురాలు కుప్పాల సౌజన్య ఎస్టీ సెల్ కార్యదర్శి కోరం కన్నారావు మండల యూత్ అధ్యక్ష కార్యదర్శులు అంబోజీ సతీష్.కుప్పాల నిరంజన్.తడికల బుల్లెబ్బాయి.సిద్ధి రాజశేఖర్.బట్ట కొమరయ్య.కనుకు వీరభద్రం.గుమ్మల నరేంద్ర.తడికల చంద్రశేఖర్.మునిగల సాంబ.సిద్ధి సంతోష్.సిద్ది కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి చేనులను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల దుమ్ముగూడెం ఇతర ప్రాంతాలలో చేతికొచ్చిన పత్తి చేను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సస్పెండ్ చేయాలని, ఆదివాసీ మహిళలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, సాగు చేసుకుంటున్న భూములకి పట్టాలు ఇవ్వాలని కోరుతూ భద్రాచలం ఐటిడిఏ పిఓ ముందు ఫారెస్ట్ అధికారులు ధ్వంసం చేసిన పంటతో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.ఐటీడీఏ పీవో రాహుల్ కి వినతిపత్రం ఇవ్వటం జరిగిందిఅనంతరం ధర్నా ను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ గౌని నాగేశ్వరరావు,భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ లు మాట్లాడుతూ చర్ల దుమ్ముగూడెం ఇతర ప్రాంతాలకు చెందిన ప్రజలు సుమారు 30 సంవత్సరాలుగా గడ్డోరుగట్టు,మామిడిగూడెం లాంటి ప్రాంతాలలో వందలాది ఎకరాలలో వందలాది కుటుంబాలు సాగు చేసుకుంటున్నాయి.అట్టి భూములపై ఇప్పుడు వచ్చిన ఫారెస్ట్ అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారికి అనుకూలంగా వ్యవహరించడం లేదని,ఆదివాసీలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారికి చెప్పకుండా వాళ్ల పంటలను ధ్వంసం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా ఫారెస్ట్ అధికార కండ్ల ముందే ఆదివాసీలు అట్టి భూములలో సాగు చేసుకుంటున్నారనీ అకస్మాత్తుగా ఫారెస్ట్ అధికారులు రాత్రికి రాత్రి పంట చేనులను ధ్వంసం చేసి చేతికొచ్చిన పంటని భూస్థాపితం చేశారని దీనితో అప్పులు తెచ్చి, ఆలు పుస్తెలు తాకట్టు పెట్టి పంట పెట్టుబడి పెట్టిన రైతులకు చావు తప్ప వేరే ఆధారం లేదని వారు అన్నారు.ఈ మధ్యకాలంలో కొత్తగా వచ్చిన ఫారెస్ట్ అధికారులు భూమిని పంపకం చేసుకోవాలని మేము చెప్పిన పంట వేయాలని జాతి వివక్షత తో వ్యవహరిస్తూ ఆదివాసులను కించపరుస్తున్న ఫారెస్ట్ అధికారులని విధుల నుండి తొలగించాలని వారి డిమాండ్ చేశారు.అటవీ హక్కుల చట్టం 1/70 యాక్ట్ పిసా యాక్టు లాంటి చట్టాలు ఉన్న పేరుకు మాత్రమే వాటిని పెట్టి ఫారెస్ట్ అధికారులు ఏజెన్సీలలో పెత్తనం చాలా ఇస్తున్నారని వారన్నారు. ఆదివాసులను అక్రమంగా వేధిస్తూ కేసులు నమోదు చేస్తున్నారని ఆదివాసీలను అడవుల నుండి గెంటి వేయడం కోసం ఫారెస్ట్ అధికారులు వ్యవహరిస్తున్నారని వారు అన్నారు తక్షణమే పంటలను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై జాతి వివక్షతో వ్యవహరిస్తున్న ఫారెస్ట్ అధికారులపై మహిళలపై కేసులను పెట్టిన ఫారెస్ట్ అధికారులపై కేసులు నమోదు చేసి సస్పెండ్ చేయాలని వారు కోరారు.అనంతరం పిఓ మాట్లాడుతూ గురువారం చర్చలు జరుపుదామని సమస్యను పరిష్కరిద్దామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ నాయకులు సూర్యకాంతం,కొండపనేని సత్యనారాయణ,కాక చంద్రయ్య. మట్ట నరసింహారావు కుంజ జోగారావు మీడియం భద్రయ్య సోడి రమణ పొంది కమల కనితి జయమ్మ మడకం సుక్కమ్మ సున్నం ఆదిలక్ష్మి మీడియం రాధా మరియు నష్టపోయిన రైతులు తదితరులు పాల్గొన్నారు  పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం02 సెప్టెంబర్2025

## దశదిన కర్మలో పాల్గొని, నివాళులర్పించిన, మనసు నాని :సత్తుపల్లి సెప్టెంబర్ 1,



ప్రజా గొంతుక న్యూస్ :చీకటి కృష్ణయ్య కి, ఘన నివాళు లు అర్పించిన మానస నాని:

సత్తుపల్లి లో, శ్రీనివాస దియేటర్ రోడ్ నందు నివాసం ఉంటున్న చీకటి కృష్ణయ్య,ఇటీవల మరణించగా, లక్ష్మీప్రసన్న ఫంక్షన్ హాల్ లోవారి దశదిన కర్మలో పాల్గొని చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి, కుటుంబ సబ్యులను పరమర్శించిన మానస నాని. ఈ, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా, అభిమానులు పాల్గొనడం జరిగింది.

## రామారెడ్డి ఎస్సై ఆధ్వర్యంలో వరద బాధితులను.రక్షించినందుకు ఎస్పీ అభినందనలు



రామారెడ్డి. ప్రజాగొంతుక న్యూస్. ప్రతినిధి. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం గత భారీ వర్షాలకు మొన్నటి భారీ వర్షాలకు గంగమ్మ వాగు దగ్గర కొండాపూర్ వాసులు టాటా ఏసీ ఒక బైకు తో ఆరుగురు చిక్కుకున్నారు రామారెడ్డి ఎస్సై మేడం లావణ్య గారికి తెలవడంతో వెంటనే తమ స్టాఫ్ తో మాకు కాల్ చేయడం జరిగింది వెంటనే అక్కడికి వెళ్లి జెసిబి శేఖర్ %నావీజ% డైరెక్టర్ రావుఫ్ జెసిబి డ్రైవర్ జమీల్ రెస్క్యూ చేయడం జరిగిందిఎస్పీ గారు గుర్తించి అభినందించడం జరిగింది ఎస్ఐ కి ఎస్పీ గ ధన్యవాదాలు. తెలిపారు

## ఎస్సి, ఎస్టీ మానిటరింగ్ కమిటీని నియమించాలని వినతి



మంచిర్యాల,సెప్టెంబర్ 1:ఎస్సి, ఎస్టీ మానిటరింగ్ కమిటీని వెంటనే నియమించాలని కోరుతూ దళిత సంఘాల నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే ఎస్సి, ఎస్టీ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు బొజ్జ శరత్, నక్క శ్రీనివాస్, తీగల శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

## విక్టరీ బాయ్స్ యూత్ ను సన్మానించిన రామకోటి రామరాజు



ప్రజ్ఞాపూర్ సెప్టెంబర్ 01 ( ప్రజా గొంతుక )మట్టి గణపతులను ప్రతిష్టించిన వారిని ఎంపిక చేసి సన్మానిస్తున్న గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వారు. అందులో భాగంగా సోమవారం నారు ప్రజ్ఞాపూర్ లోని రామాలయంలో విక్టరీ బాయ్స్ యూత్ వారు ఏర్పాటు చేసిన భారీ మట్టి గణపతిని దర్శించి యూత్ సభ్యులను సన్మానించి జ్ఞాపిక అందజేశారు. శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్బంగా మాట్లాడుతూ... గత 10 సంవత్సరాలనుండి 15 మంది యువకులు కలిసి భక్తి శ్రద్దలతో మట్టి గణపతిని పూజించి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. నేటి యువత ఆధ్యాత్మికంగా ముందుండలన్నారు. ఈ కార్యక్రమంలో లాయర్ రాంఫణిధర్ శర్మతో పాటు విక్టరీ బాయ్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## గణనాధుని సన్నిధిలో ఘనంగా కుంకుమ పూజ



గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 1 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపల్లి మండలం తిరుమలాపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో మహిళా మణులు ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు ప్రతిఏటా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి వివిధ రకాల పూజ కార్యక్రమాలను నిర్వహించి ప్రాణికోటి సుభిక్షంగా ఉండాలని వానలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మహిళా మణులు కుంకుమ పూజలు నిర్వహించి బొజ్జ గణపయ్యను వేడుకున్నారు ఈ కార్యక్రమంలో మహిళా మణులు పిల్లలు పెద్దలు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు నిర్వాహకులతో పాటు గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## కుక్కల బాలు ముదిరాజ్ ఆధ్వర్యంలో గణనాథుని పూజ అన్నదానం



కవ్వగూడలో భక్తి స్ఫూర్తిగా సత్కార్యం ప్రజా గొంతుక.శంషాబాద్ మండలంలోని కవ్వగూడ గ్రామపంచాయతీ సమీపంలో శివాజీ యూత్ క్లబ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తి స్ఫూర్తిగా కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా కుక్కల బాలు ముదిరాజ్ ఆధ్వర్యంలో గణనాథుని పూజ నిర్వహించి, అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు. గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దైవసన్నిధిలో సత్కార్యాన్ని సాక్షాత్కరించారు.కార్యక్రమంలో పాల్గొన్న కుక్కల బాలు ముదిరాజ్ మాట్లాడుతూ%-%"దానాలలో అన్నదానం మిన్న. భక్తులకు అన్నప్రసాదం పంచడం నాకు అపారమైన సంతృప్తి ఇచ్చింది. ఈ సత్కార్యం ఎప్పటికీ నిలిచి ఉంటుంది" అని అన్నారు.గ్రామ యువత, శివాజీ యూత్ క్లబ్ సభ్యులు, స్థానికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అన్నదాన వితరణ కార్యక్రమం





ప్రజాగొంతుక (పాపన్నపేట సెప్టెంబర్ 1)మండల కేంద్రమైన పాపన్నపేటలో సోమవారం రోజుపాత పోస్ట్ ఆఫీస్ దగ్గర కొలువైన వినాయకుని వద్ద కుంకుమ అర్చన కార్యక్రమం దిగంబర్ పంతులు గారి ఆధ్వర్యంలో కనుల పండుగ గా జరిగింది. మరియు అన్నదాన వితరణ కార్యక్రమం దాత కనుకంటి శ్రీనివాస్ మరియు మండలి సభ్యుల ఆధ్వర్యంలో జరిగింది. ఇందులో గ్రామ ప్రజలు మరియు మండలి సభ్యుల శ్రీరాం దుర్గయ్య,పుర్రె శ్రీకాంత్,కనుకంటి బేతయ్య,యాదగిరి,రాజు,అజయ్, దుర్గాప్రసాద్ లు పాల్గొన్నారు.



## ఘనంగా గణపతి నవరాత్రులు నిర్వహించిన వానర సేన యూత్ అసోసియేషన్

వనపర్తి జిల్లా ప్రజా గొంతుక సెప్టెంబర్ 1వనపర్తి జిల్లా కేంద్రంలోని వానరసేన యూత్ అసోసియేషన్ రామ్ నగర్ కాలనీలో సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో 6 వ. రోజు గణపతి నవరాత్రి ఉత్సవాల పది రోజులు ప్రతిష్టించిన వినాయక మండపంలో సోమవారం గణనాథుడి సహస్ర పుష్ప అర్చన పూజ కార్యక్రమంలో సంతోష్ యాదవ్ కుటుంబ సతీ సమేతంగా పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా సంతోష్ యాదవ్ మాట్లాడుతూ....వానరసేన యూత్ అసోసియేషన్.. రాం నగర్ కాలనీ వారి అధ్వర్యంలో ఎర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది కాబట్టి వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు అనంతరమే అన్నదాన కార్యక్రమం అందరు తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని, కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ముఖ్యంగా వనపర్తి జిల్లా పరిధిలోని ప్రజలలో ఉన్న సోదరభావం, ఐక్యత ఎంతో సంతోషాన్ని కల్పిస్తుందని ప్రజలందరూ ఈరోజు నుండి నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు ఎటువంటి ఆటంకాలు లేకుండా నవరాత్రులు, నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వానర సేన యూత్ సాయి యాదవ్ చరణ్ రామ్ శివ చింటూ లోకేష్ బబ్లూ రికీ చియాన్ డప్పు స్వామి సాయి యాదవ్ గద్వాల్ చిట్యాల చెన్నయ్య మన్యం కడమంచి శేఖర్ దుప్పల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు

## వరద సహాయక చర్యల్లో అధికార యంత్రాంగం



జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 1)సోమవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండలం వెంకటాపూర్ గ్రామంలో భారీ వర్షాలు వరద ఉధృతికి దెబ్బతిన్న రోడ్డు మరియు పంట పొలాలను సంబంధిత పంచాయతీరాజ్ ఈ .ఈ నరసింహులు, రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు పడటం వల్ల ప్రకృతి విపత్తుల నేపథ్యంలో భారీ నష్టాలను చవిచూడాల్సి వచ్చిందని రోడ్లు కల్వట్లు కాజ్వే లు కోతకు గురై రవాణా స్తంభించిందని యుద్ధ ప్రాతిపదికతాత్కాలిక మరమ్మతులు చేపట్టి రవాణాను పునరుద్ధరించే పనిలోఉన్నామన్నారు. శాశ్వత మరమ్మతులు,పంట నష్టాన్ని కూడా అంచనా వేస్తున్నామని నివేదికలు ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందన్నారు.

## శాశ్వతంగా చేపట్టే పనులపై ప్రభుత్వానికి నివేదికలు అందించడం జరుగుతుంది





మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబరు 01)యుద్ధ ప్రాతిపదికన తాత్కాలిక మరమ్మత్తులు జరుగుతున్నాయని, పంట నష్టం అంచనాలు కూడా వేగం పుంజుకున్నాయని, శాశ్వతంగా చేపట్టే పనులపై నివేదికలు ప్రభుత్వానికి అందిస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు.శంకరంపేట ఏ మండలంలో భారీ వర్షాలు వరద ఉధృతికి నార్సింగ్ – పెద్ద శంకరంపేట్ రహదారిలోని కొట్టుకుపోయిన దానంపేట వద్ద ఆర్ అండ్ బి రోడ్డు దెబ్బతిన్న రోడ్లు కల్వర్టులు, క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్లు కల్వర్టులు వంతెనలు దెబ్బతిన్న వాటిని ప్రస్తుతం తాత్కాలికంగా మరమ్మత్తులు చేసి రవాణా ను పునరుద్ధరించే దిశగా ముందుకు పోతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భారీ వర్షాలు నష్టాలపై సహాయక చర్యలు ముమ్మరం చేస్తూ ఆదుకుంటుందని ఎవరు ఆందోళన ఆందోళన పడాల్సిన పనిలేదని వివరించారుఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ నరసింహులు, ప్రత్యేక అధికారి సివిల్ సప్లై జగదీష్, తాసిల్దార్ శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## విఘ్నేశ్వరుడి దీవెనలతోనే విజయాలు సాధ్యం

కొడిచెర్ల తండాలో వినాయక మండపాలు సందర్శించిన మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి కొత్తూరు, సెప్టెంబర్ 01 (ప్రజా గొంతుక):వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ఐక్యత%-%భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు.కొత్తూరు మండలంలోని కొడిచెర్ల తండాలో ప్రతిష్టించిన పలు వినాయక మండపాలను ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ %-%"ఏకదంతుడి దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి. ఎలాంటి విఘ్నాలు లేకుండా తెలంగాణ సమాజం ముందుకు సాగాలి. గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో, సౌభ్రాతృత్వంతో సాగాలని" ఆకాంక్షించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జరుపుల సంతోష్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ దశరథ్ నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి నుండి సిరిసిల్ల వెళ్లేందుకు తాత్కాలిక రోడ్డు వేయించిన జిల్లా కలెక్టర్.



ప్రజాగొంతుక. న్యూస్. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ గత ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు వలన కామారెడ్డి నుంచి సిరిసిల్ల వెళ్లే బ్రిడ్జి పై నుంచి అధిక వరద వెళ్ళి బ్రిడ్జి చెడిపోయి రాకపోకలు ఆగిపోయినందున ఈ బ్రిడ్జిని సోమవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ క్షేత్రస్థాయిలో పరిశీలించి తాత్కాలిక రోడ్డు నుండి రాకపోకలు ప్రారంభించేలా త్వరగా మరమ్మతులు పనులు పూర్తి చేయాలనీ, తదుపరి రానున్న రెండు, మూడు రోజులు జిల్లాలో అధిక వర్ష సూచన ఉన్నది కావున ఇట్టి రోడ్డుకు సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్ అండ్ బి ఈఈ మోహన్ ను ఆదేశించారు. తదుపరి పల్వంచ గ్రామంలో సానిటేషన్ ను పరిశీలించి ఎక్కడ అపరిశుభ్ర పరిస్థితులు లేకుండా పగద్బాందిగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ను ఆదేశించారు. పల్వంచ గ్రామంలో అధిక వర్షాల వలన కూలిన ఇండ్లను పరిశీలించడం జరిగింది మరియు వాటికి సంబంధించిన ఆర్థిక సహాయం మంజూరుకు సంబంధించి బిల్లులు త్వరగా పంపాలని తహసీల్దార్ ని ఆదేశించారు. జిల్లాలో రేపటి నుంచి అధిక వర్షం పడే అవకాశం ఉన్నందున సిబ్బంది అందరూ కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండి ఎటువంటి ప్రాణ నష్టం మరియు ఆస్తి నష్టం జరగకుండా చూడాలనీ తాసిల్దార్ గారిని ఆదేశించినారు. ఏదైనా అత్యవసరమైతే తప్ప బయటకి వెళ్ళొద్దని ప్రజలకు సూచించినారు.అలాగే అంగన్వాడీ కేంద్రం ను సందర్శించి వంట గదిని పరిశీలించి పిల్లలకు పరిశుభ్రంగా వండి వేడి పౌష్టికాహారం అందించాలని సూచించారు. అంగన్వాడీ చిన్నారులను ఎత్తుకొని ముద్దుచేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పాపన్నపేట మండలంలోని ముంపుకు గురైన గ్రామాలను సందర్శించిన

మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ప్రజాగొంతుక( పాపన్నపేట సెప్టెంబర్ 01)గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసినటువంటి భారీ వర్షాలకు పాపన్నపేట మండలంలోని చాలా గ్రామాలు అతలాకుతలం గా మారి వేల ఎకరాల వరి పంట నష్టం జరిగిన విషయం తెలిసిందే. ఈ విషయమై మండలంలోని భాజపా నాయకత్వం గౌరవనీయ ఎంపీ రఘునందన్ రావు గారి కి ఈ విషయం చేరవేయడం జరిగింది. దీంట్లో భాగంగా ఎంపీ ఆదేశాల మేరకు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ పాపన్నపేట మండలంలో ముంపునకు గురైన గ్రామాలు ఎల్లాపూర్ పొడిచిన పల్లి కొత్తపల్లి కుర్తివాడ ఆరేపల్లి పాపన్నపేట ముద్దపురం రామ తీర్థం మల్లంపేట కొత్త లింగయ్య పల్లి చికోడ్ కొంపల్లి నార్సింగి బాచారం కొడపాక గ్రామాలలో పరీక్షించడం జరిగింది. పంట నష్టాలను రైతులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ మాట్లాడుతూ పంట నష్ట నివారణ చూస్తే కళ్ళకు నీళ్లు వస్తున్నాయని బాధను వ్యక్తం చేశారు రైతులు వారి యొక్క దీనగాతను చెప్పుకొ లేని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు అ ఇంకా భారీ వచ్చా వర్షాలు వచ్చే ప్రమాదమునందున ఈ సమయంలో ఏం జరుగుతుందో తెలియని అయోమయ స్థితిలో ఉన్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వేలో మెదక్ కలెక్టరేట్ కు వచ్చి పోతూ తూతూ మంత్రంగా అధికారులకు ఆదేశాలు ఇచ్చి వెళ్లినటువంటి విషయం రైతులను వంచించడమే అన్నారు రైతు ప్రభుత్వం అని చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం యొక్క పథకాలైన పసలు భీమ యోజన పథకాన్ని రాష్ట్రంలో అమలు చేసినట్లయితే రైతులకు ఆసరాగా ఉండేదని తెలియజేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి తన అధికార పీఠాన్ని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు తప్ప రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని ఈ నష్టాన్ని కేంద్ర ప్రభుత్వానికి జాతీయ విపత్తు కింద ప్రకటించాలని కోరినటువంటి దాఖలు లేవని తెలియజేశారు ఇంత పెద్ద నష్టం నష్టం జరిగినందుకు రైతులకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తొందరగా పంట పొలాలు సర్వే చేయించి ఎకరాకి 40 వేల రూపాయలు తక్షణమే చెల్లించాలని లేనిపక్షంలో రైతులతో ప్రభుత్వ కార్యాలయం ముట్టడించి నిరసనలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలియజేశారు ఈ సర్వేలో భాగంగా గ్రామాలలో పర్యటించి తెలుసుకున్న పంట పొలాల సర్వే నంబర్లు లబ్ధిదారుల పేర్లు తో పాటు ఏఈఓ నాగరాజు గారు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న అతనికి ఒక మెమోరాండం సమర్పించడం జరిగింది. క్షేత్ర స్థాయి పర్యటనలో జిల్లా నాయకులతో పాటు జిల్లా నాయకులు బి.కొండ రాములు మండల సీనియర్ నాయకులు శంకరన్న బీజేవైఎం నాయకులు శ్రీరామ్ నరేష్ మాజీ జనరల్ సెక్రటరీ మెట్టు దుర్గాప్రసాద్ ఓబీసీ నాయకులు నాగేష్ మండల నాయకులు దుర్గేష్ మల్లేష్ ప్రభు యేసు తోపాటు రైతులు రైతు నష్టనివారణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.







# గంగమ్మఒడిలోకి గణపయ్య

కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో భక్తి శ్రద్దలతో గణపయ్య నిమర్జనం ప్రధానోపాధ్యాయులు మావూరుగల్ల బసప్ప.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మావూరుగల్ల బసప్ప ఆధ్వర్యంలో భక్తి శ్రద్దలతో విద్యార్థులు వినాయక నిమజ్జన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బసప్ప మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆధ్యాత్మిక భావాలను పెంపొందించుకోవాలని సూచించారు.విద్యార్థుల కోరిక మేరకు విగ్నేశ్వరుని ప్రతిష్టాపన పాఠశాలలో ఏర్పాటు చేసుకొని ఐదు రోజులపాటు నిత్యం పూజలు అందుకొని సోమవారం రోజు అధ్యాపక బృందం సహాయంతో భక్తిశ్రద్దలతో,ఆట పాటలతో,భజనలతో,సౌండ్ సిస్టమ్,విద్యార్థులు,ఉపాధ్యాయులు ప్రశాంతంగా బొజ్జ గణపయ్యను గంగమ్మ ఒడిలోకి నిమజ్జనం చేయడం జరిగిందన్నారు.పదవ తరగతి విద్యార్థులు గణనాథుని లడ్డును 15,101 రూ"లకు స్వాధీన పరచుకొని పదవ తరగతి సంవత్సరం పరీక్షలో పాఠశాల తరుపున 100 శాంతం ఉత్తీర్ణత సాధించాలని వినాయకున్ని కోరుతూ,విద్యార్థులందరికీ తీర్థ ప్రసాదలను అందించారు.అదేవిధంగా 10వ తరగతి విద్యార్థి మల్లేష్ గణపయ్య చేతిలోని పవిత్రమైన పండ్లు ఫలాలు,శాలువను 2,801 రూ"లకు సొంతం చేసుకొని స్వామి వారి దీవెనలు పొందారు.గణనాథుని కరుణాకటాక్షాలు విద్యార్థులపై ఎల్లప్పుడూ ఉండాలని,ఈ సంవత్సరం కూడా పదవ తరగతిలో మంచి ప్రతిభ కనబరిచి 100శాంతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు,అధ్యాపక బృందానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరినారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం,విద్యార్థులు,హాస్టల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేసిన బండారి గంగాధర్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 01: మెదక్ జిల్లా. శివంపేట మండలం,రత్నాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు క్రీడాకారులకు టీ షర్ట్స్ (స్పోర్ట్స్ దుస్తులు) కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి,మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,బిజిఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ సంఘ సేవ బండారి గంగాధర్ గారి ఆధ్వర్యంలో, క్రీడాకారులకు టీ షర్ట్స్ స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ నిర్వహించడం జరిగింది. అలాగే ఇలాంటి కార్యక్రమం చేయడంలో ఎంతో సంతోషకరంగా భావించడం జరిగింది.క్రీడాకారులకు ప్రోత్సహిస్తే ఆటలు ఆడి జిల్లాస్థాయిలో రాష్ట్రస్థాయిలో నేషనల్ స్థాయిలో ఆడి గెలిచి మంచి పేరు మీయొక్క తల్లిదండ్రులకు ఈ యొక్క పాఠశాలకు చిరస్థాయిగా ఉండే విధంగా పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టాలని వారికి ప్రోత్సహించడం జరిగింది. అలాగే మీరు సంపాదించినటువంటి స్వీట్ మెమోరీస్ ఎప్పటికీ ఇలాగే నిలిచిపోయే విధంగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలి అంటూ ఆయన ప్రసంగించడం జరిగింది. అలాగే మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి, క్రీడాకారులకు ప్రోత్సహిస్తే మంచి ఆటలు ఆడి మీరు భవిష్యత్తులో చిరస్థాయిగా నిలిచి ఉండే విధంగా మీ యొక్క పాఠశాలకు మీ యొక్క గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టి మంచి భవిష్యత్తును ఎంచుకోవాలని ఆమె ప్రసంగించడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు సిబ్బంది కూడా విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మీ యొక్క సహాయ సహకారాలు అందించి వాళ్లను పై స్థాయిలో చేరే విధంగా ప్రోత్సహించి వారికి సహకరించాలని ఆమె ప్రసంగించడం జరిగింది.. ఉన్నత పాఠశాల హెచ్ఎం బి.వేణుగోపాల్ రావు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ గారిని మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిన్ రెడ్డి గారిని స్వాగతం పలుకుతూ ఈ యొక్క పాఠశాల వర్షం పడితే విద్యార్థులు ఉండలేని పరిస్థితికి చేరిందని విన్నపించడం జరిగింది.ఈ యొక్క పాఠశాలకు మీ యొక్క సహాయ సహకారాలు అందించి నూతన భవనాన్ని సాంక్షన్ చేయగలరని తెలియజేయడం జరిగింది.అతిరథ భగీరథ మహారత నాయకులకు స్వాగతం పలుకుతూ వచ్చినటువంటి ముఖ్య అతిథులకు శాలువాతో సన్మానం చేసి గౌరవించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్.మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, మాజీ ఎంపిటిసి జంగం విజయ వెంకటేష్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్,రత్నాపూర్ మాజీ సర్పంచ్ కుమ్మరి శంకర్,ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరుపతి రాథోడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి కిష్టయ్య. బండారి నగేష్. చిక్కుడు బాలేష్, రామ్మోహన్ రెడ్డి, నవపేట్ అశోక్,బిజిఆర్ యువసేన అధ్యక్షుడు కుమ్మరి నాగరాజు, అడ్వకేట్ జనుముల గణేష్,బండారి సాయి కిరణ్, మన్నె శ్రీనివాస,మహేష్,పిల్లుట్ల గ్రామ కమిటీ యూత్ అధ్యక్షుడు పిల్లి నరేష్,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాలరావు,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.






# పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ డిమాండ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 1వ తేదీని పెన్షన్ విగ్రహ దినంగా పాటిస్తూ స్థానిక ప్రభుత్వ ప్రాజెక్ట్ ఉన్నత పాఠశాల బ్రహ్మగిరి (దోమలపెంట)లో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సి.పి.ఎస్.టి.ఇ.ఎ - టీ.ఎస్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు యన్. శంకర్ రాథోడ్ మాట్లాడుతూ, "పెన్షన్ భిక్ష కాదు, ఉద్యోగి హక్కు. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు పరచాలి" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె. స్టెల్లా, అశోక్, వీరశేఖర్, విజయ, పరమేష్, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



# యూరియా కొరత తీర్చాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి వినతి పత్రం.

అందజేసిన శివంపేట మండల ఫ్యాక్స్ చైర్మన్.శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,సెప్టెంబర్ 01:మెదక్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా వ్యవసాయాధికారిని కలిసిన శివంపేట ఫ్యాక్స్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి రైతుల తరపున యూరియా ఎరువు కొరత సమస్యపై వినతిపత్రం సమర్పించారు. రైతులు ఎరువుల కొరతతో ఇబ్బందులు పడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా వ్యవసాయాధికారిని కోరారు. ఈ సందర్భంగా వారు సమకూలంగా స్పందించి మండలానికి సరిపడా యూరియాని అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు అధ్యక్షుడు మహేష్ యాదవ్, శివంపేట ఫ్యాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సమస్యలను పరిష్కరించండి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 01:తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా కమిటీ తరపున అధ్యక్షులు పత్రాల యాద గౌడ్ జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కముల మైసయ్య యాదవ్ గార్ల అధ్యక్షతన సోమవారం రోజున కొత్తగా వచ్చినటువంటి జిల్లా వ్యవసాయ అధికారి దేవి కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జిల్లాలో కురిసిన అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్నటువంటి పంటలను మండలాల వారిగా అధికారులతో సర్వే చేయించి రైతులకు నష్టపరిహారం తొందరగా ఇప్పించగలరని మరియు యూరియా కొరత వల్ల రైతులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యను మండలాల వారిగా ప్రతి సొసైటీ రోజుకు రెండు లారీలు యూరియా సరఫరా చేసి రైతులకు న్యాయం చేయగలరని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంతం గారి వెంకటేశం కార్యదర్శి నరేందర్,కార్యదర్శి రమేష్ యాదవ్, శ్రీకాంత్,యేసయ్య తదితరులు పాల్గొన్నారు.



# విఘ్నాల తొలగి అందరికీ శుభాలు కలగాలి

తంగెళ్ల శ్రీనివాస్ రెడ్డి సంగీత, ఎడ్ల సునీల్ కుమార్ విజయ కుమారి, మిక్కిలినేని క్రాంతికుమార్ దంపతుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 1) సూర్యాపేట: గణనాథుని ఆశీస్సులతో విఘ్నాలు తొలగి ప్రజలందరికి శుభాలు కలగాలని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు. 14 వ వార్డు ఆటోనగర్ నందు కిషోర్ థియేటర్ సమీపంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద ఎనిమిదో వార్షికోత్సవ సందర్భంగా సోమవారం తంగెళ్ల శ్రీనివాస్ రెడ్డి సంగీత, ఎడ్ల సునీల్ కుమార్ విజయ కుమారి, మిక్కిలినేని క్రాంతి కుమార్ దంపతుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను కులాలకు మతాలకు అతీతంగా ఎంతో ప్రశాంతంగా నిర్వహించుకోవడం హర్షణీయమని వారన్నారు. విఘ్నేశ్వరుని కృపతో ప్రజలందరూ సుఖ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గుండపనేని కిరణ్, గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు రామ్ దేని ఆదినారాయణ, దేశోజు యాదగిరి, కృష్ణ, వేణు, మల్లయ్య, బాలయ్య, మల్లేష్, త్రినాథ్, ఏ యాదగిరి, చిట్టిబాబు, విజయ్, రాజు, పాషా, మిల్కి రాజు, ధీరజ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం02 సెప్టెంబర్2025



వెంకటాపురం సెప్టెంబర్ 1 ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండలం, నుండి భద్రాచలం వెళ్లే ప్రధాన రహదారిపై ఇసుక లారీలు గత మూడు రోజుల నుండి రోడ్లమీద ఉన్న గుంతలలో ఇరుక్కోవడంతో వాహనాలకు మూడు రోజులుగా అంతరాయం ఏర్పడింది. చర్ల వెంకటాపురం ప్రయాణం చేయాలంటే నరకప్రాయంగా ఉంది. ములుగు జిల్లా రామచంద్రాపురం వద్ద రెండు ఇసుక లారీలు ప్రధాన రహదారిపై గుంతలలో ఇరుక్కుపోవడంతో, ఇరువైపులా వచ్చిపోయే వాహనాలకు అంతరాయంగా ఏర్పడింది. గ్రామస్తులు ఫిర్యాదుతో వెంకటాపురం మండల ఎస్సై కొప్పుల తిరుపతిరావు స్పందించి 110 చైన్ మిషన్తో రెండు లారీలను తొలగించారు. ప్రజలు 108 వాహనాలకు కూడా దారి లేకుండా రోడ్డుకు రెండు ప్రక్కల లారీలు నిలిపి కిలోమీటర్ల పొడవు ఉండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ రోడ్డు మీద వాహనాలు దిగటంతో 108 అంబులెన్స్ ఫోన్ చేసినా రావడానికి దారి లేక ఇబ్బంది అవుతుంది.ఇది ఇలాగే కొనసాగితే రామచంద్రపురం చర్ల వెంకటాపురం ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని చెబుతున్నారు. ఇసుక లారీలకు డీడీలు తీసి ఆన్లైన్లో పంపుతున్నారే కానీ పార్కింగ్ కి ప్లేస్ లేదు. లారీలకి ఈ వర్షాకాలం గుంతలమయమైన రోడ్లలో ప్రాణాలు అరి చేతిలో పెట్టుకొని వెళుతున్న వాహనదారులు ప్రజలు. ఇది ఎన్ని సార్లు అధికారులకు మొరపెట్టుకున్న ఆర్ఎంబి అధికారులు కానీ తాసిల్దార్, కానీ ఎమ్మెల్యే,మంత్రులు కానీ ఎలాంటి స్పందన లేదు . ఓట్లకు వచ్చి అది చేస్తాం. ఇది చేస్తామని ప్రగల్బాలు పోతారు కానీ ఉన్న సమస్యను తీర్చమంటే వాళ్ళకి కనబడటం లేదా! అని ప్రశ్నిస్తున్న ప్రజలు ఈ ఇసుక రాంపుల వల్ల రోడ్లు రహదారులు గుంతలు పడి వర్షపు నీరు నిలవడంతో అవి రోడ్ల చెరువుల అనిపిస్తుంది. ఇదిలా ఉండగా గుంతల పడిన రోడ్లపై హాస్పిటల్ కి వెళ్ళాలి అన్న స్కూళ్లకు వెళ్లాలన్న బస్సులు గాని బైకులు గాని ఆ గుంతలలో ఎక్కడ పడిపోతాము అని ప్రాణాల అరచేతిలో పట్టుకొని భయం గుప్పెట్లో బతుకుతున్న ప్రజలు. ఇకనైనా ప్రభుత్వాధికారులు స్పందించి ఈ రోడ్డు మరమ్మత్తులు చేయాలని ప్రభుత్వాన్ని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పత్తి చేనులను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: చర్ల దుమ్ముగూడెం మండలాల్లో ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పత్తి చేనులను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకొని, ఆదివాసి మహిళలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి వారు సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలనే ప్రధాన డిమాండ్లతో సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయం ముందు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు ధర్నా నిర్వహించి, అనంతరం ఐటిడిఏ పిఓ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధర్నా ను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ గౌని నాగేశ్వరరావు,భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ లు మాట్లాడుతూ చర్ల దుమ్ముగూడెం ఇతర ప్రాంతాలకు చెందిన ప్రజలు సుమారు 30 సంవత్సరాలుగా దుమ్ముగూడెం మండలం గడ్డోరుగట్టు, చర్ల మండలం మామిడిగూడెం ప్రాంతాలలో వందలాది ఎకరాలలో వందలాది కుటుంబాలు సాగు చేసుకుంటున్నాయి.అట్టి భూములపై ఇప్పుడు వచ్చిన ఫారెస్ట్ అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారికి అనుకూలంగా వ్యవహరించడం లేదని,ఆదివాసీలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారికి చెప్పకుండా వాళ్ల పంటలను ధ్వంసం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా ఫారెస్ట్ అధికార కండ్ల ముందే ఆదివాసీలు అట్టి భూములలో సాగు చేసుకుంటున్నారనీ అకస్మాత్తుగా ఫారెస్ట్ అధికారులు రాత్రికి రాత్రి పంట చేనులను ధ్వంసం చేసి చేతికొచ్చిన పంటని భూస్థాపితం చేశారని దీనితో అప్పులు తెచ్చి, ఆలు పుస్తెలు తాకట్టు పెట్టి పంట పెట్టుబడి పెట్టిన రైతులకు చావు తప్ప వేరే ఆధారం లేదని వారు అన్నారు.ఈ మధ్యకాలంలో కొత్తగా వచ్చిన ఫారెస్ట్ అధికారులు భూమిని పంపకం చేసుకోవాలని మేము చెప్పిన పంట వేయాలని జాతి వివక్షత తో వ్యవహరిస్తూ ఆదివాసులను కించపరుస్తున్న ఫారెస్ట్ అధికారులని విధుల నుండి తొలగించాలని వారి డిమాండ్ చేశారు.అటవీ హక్కుల చట్టం 1/70 యాక్ట్ పిసా యాక్టు లాంటి చట్టాలు ఉన్న పేరుకు మాత్రమే వాటిని పెట్టి ఫారెస్ట్ అధికారులు ఏజెన్సీలలో పెత్తనం చాలా ఇస్తున్నారని వారన్నారు. ఆదివాసులను అక్రమంగా వేధిస్తూ కేసులు నమోదు చేస్తున్నారని ఆదివాసీలను అడవుల నుండి గెంటి వేయడం కోసం ఫారెస్ట్ అధికారులు వ్యవహరిస్తున్నారని వారు అన్నారు తక్షణమే పంటలను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై జాతి వివక్షతో వ్యవహరిస్తున్న ఫారెస్ట్ అధికారులపై మహిళలపై కేసులను పెట్టిన ఫారెస్ట్ అధికారులపై కేసులు నమోదు చేసి సస్పెండ్ చేయాలని వారు కోరారు. అనంతరం ఐటిడిఏ పిఓ మాట్లాడుతూ గురువారం చర్చలు జరుపుదామని సమస్యను పరిష్కరిద్దామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ నాయకులు సూర్యకాంతం,కొండపనేని సత్యనారాయణ,కాక చంద్రయ్య. మట్ట నరసింహారావు కుంజ జోగారావు మీడియం భద్రయ్య సోడి రమణ పొంది కమల కనితి జయమ్మ మడకం సుక్కమ్మ సున్నం ఆదిలక్ష్మి మీడియం రాధా మరియు నష్టపోయిన రైతులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.



## అన్నిదానాల్లో అన్నదానం గొప్పది

43వ వార్డు నెహ్రూ నగర్ లో ఘనంగా అన్నదాన కార్యక్రమం ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్1) సూర్యాపేట: అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని మాజీ కౌన్సిలర్,మాజీ మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ బత్తుల ఝాన్సీ రమేష్ అన్నారు.జిల్లా కేంద్రంలోని 43వ వార్డ్ నెహ్రూ నగర్ లో మాజీ కౌన్సిలర్ బత్తుల ఝాన్సీ రమేష్ సౌజన్యంతో జరుగుతున్నగణేష్ నవరాత్రి ఉత్సవాల 37వ వార్షికోత్సవం సందర్భంగా నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద సోమవారం డాక్టర్ కందుల శ్రీరామ్ కుమార్ స్రవంతి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 37 సంవత్సరాలుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ వినాయక చవితి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు.ఆ గణనాథుని దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కులమతాలకు అతీతంగా వార్డు ప్రజలందరూ ఈ వేడుకల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు.ఉత్సవ కమిటీ వారికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు మట్టపల్లి లింగయ్య సత్యవతి, యాపాల వెంకటరెడ్డి అరవింద, బత్తుల కౌసల్య దశరథ, మహమ్మద్ రఫీ కరీమున్నీసా బేగం, పటేల్ వంశీకృష్ణారెడ్డి, మాందాసు కిరణ్ గౌడ్ లక్ష్మి, బత్తుల వెంకటరాజు రమణమ్మ, సుంకర సందీప్ శ్రావణి, పర్వీన్ బేగం, సభ్యులు బత్తుల నాగరాజు, మెకానిక్ మస్తాన్, వెంకన్న, రఘు, శ్రీనివాస్, లింగయ్య, రమణి, రమణ, ప్రమీల, నిర్మల, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటలో కేసును చేధించిన ధర్మపురి పోలీసులు



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 1 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ ధర్మపురి మండలం కేంద్రంలో మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడించిన జగిత్యాల గౌరవ డి యాస్ పి రఘుచందర్ మాట్లాడుతూ పిర్యాదిదారు అయిన కోలేటి మల్లికార్జున్ తండ్రి విశ్వనాధం, వయస్సు: 50 సంవత్సరాలు, కులం: వైశ్య, గ్రామం ధర్మపురి అను అతడు తేది: 30.08.2025 రోజున ఎప్పటిలాగే ఉదయం సుమారు 10.00 గంలకు, తన ఇంటికి తాళం వేసి బట్టల షాపుకు వెళ్ళి. ఆదే రోజున తిరిగి రాత్రి అందాద 7.00 గంటల సమయంలో ఇంటికి వెళ్ళి చూడగా, ఇంటి తలుపుల తాళం పగులగొట్టి, బీరువాలో వున్నా 227.100 గ్రాముల(సుమారు 22.71 తులాలు) బంగారు ఆభరణాలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలిచుకుపోయినారని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా, ధర్మపురి ఎస్.ఐ, పి. ఉదయ్ కుమార్, కేసు నమోదు చేయగా, ధర్మపురి సి.ఐ ఎ. రాంనర్సింహ రెడ్డి, సర్కిల్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గారు విచారణ చేపట్టినారు.

విచారణలో భాగంగా, అశోక్ కుమార్ ఐ పి ఎస్, జగిత్యాల జిల్లా యాస్ పి గారి ఆదేశాల మేరకు మరియు జగిత్యాల డి యాస్ పి .రఘుచందర్ సూచనలతో రెండు బృందాలుగా ఏర్పడి, సి సి టి వి ల ఆదారంగా కోలేటి మల్లికార్జున్ ఇంట్లో బంగారు ఆభరణాలు దొంగతనం చేసినది ఇద్దరు మైనర్లు(సొంత అన్నతమ్ములు)గా గుర్తించి, ఈ రోజున అనగా తేది: 01.09.2025 రోజున ఉదయం సుమారు 10.30 గంటల సమయంలో, ఆ ఇద్దరు మైనర్లును వారి ఇంటివద్ద అదుపులోకి తీసుకొని, వారి నుంచి మొత్తం బరువు 227.100 గ్రాముల(సుమారు 22.71 తులాలు) వాటి ప్రస్తుత మార్కెట్ విలువ సుమారు 22-లక్షలు గల బంగారు ఆభరణాలను ఇద్దరి పంచుల సమక్షంలో స్వాధీన పరుచుకొని, ఇద్దరు మైనర్లును గౌరవ జువెనైల్ జస్టిస్ బోర్డ్, జగిత్యాల యందు హాజరు పరచటం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి రవిచంద్ర గారు మాట్లాడుతూ ఎవరు కూడా విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో పెట్టుకోవాలని, ప్రతి ఒక్కరు తీసి కెమెరాలను పెట్టుకోవాలని, స్వీయ భద్రతా చర్యలు పాటించాలని, అనుమానిత వ్యక్తుల పట్ల జాగ్రత్త ఉండాలని తెలిపినారు. ఇట్టి కేసును అతి తక్కువ సమయంలో చేదించిన, జగిత్యాల డి యాస్ పి రఘుచందర్ గారిని, ధర్మపురి సి.ఐ., ఎ. రాంనర్సింహ రెడ్డి, ఎస్.ఐ,లు., పి. ఉదయ్ కుమార్, రవీందర్ కుమార్, మరియు కానిస్టేబుల్స్ అయిన .రమేష్ నాయక్, రణధీర్, .రమేష్, రామస్వామి, అరీఫ్, మహేందర్ మరియు ఇతర సిబ్బందిని జిల్లా యాస్ పి అశోక్ కుమార్ ఐ పి ఎస్ అభినందించినారు





## స్నేహ యూత్ కు విరాళం

వలిగొండ 1 ప్రజా గొంతుక వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా.స్నేహ యూత్ సభ్యులకు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి సోమవారం 5000 రూపాయలు విరాళం అందజేశారు అదేవిధంగా అదే గ్రామానికి చెందిన రజక కమిటీకి 5000 రూపాయలు విరాళం అందజేశారు ఈ కార్యక్రమంలో స్నేహ యూత్ సభ్యులు రజక సంఘం సభ్యులు నాయకులు బుర్ర నరసింహ మహిపాల్ రెడ్డి బాసాని శ్రీనివాస్ పోలేపాక నరసింహ రెబ్బాల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విముక్త చిరుతల కక్షి పార్టీ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ మున్సిపాల్ కమిషనర్‌కు వినతిపత్రం





-వరంగల్ జిల్లా అధ్యక్షులు కన్నాల రవికుమార్ ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):వరంగల్ తూర్పు 41వ డివిజన్ ఉర్సు-హరిజనవాడలో మా యొక్క ఎస్సీ కాలనీలో 50 ఏళ్ల క్రితం నుంచి సర్కార్ బావి ఉంది.గత 5 సంవత్సరాలుగా సర్కార్ బావి,నల్ల హౌస్ నిరుపయోగంగా ఉంది.మా యొక్క కాలనీవాసులకు వాటర్ ఇబ్బంది కలిగినప్పుడు వాడుకోవడం జరుగుతుంది.బావిలో చెత్తాచెదారం వల్ల వాడుకోకపోవడం వలన చుట్టుపక్కల ఉన్న చిన్న పిల్లలు బావి దగ్గరకు వచ్చి తొంగి చూడడం జరుగుతుంది.దానివల్ల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉంది.కావున మా యందు దయతలిచి భావి మూసి వేయకుండా జాలి వేసి,నల్ల హౌస్ మూసివేసి ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా చూడగలరని కాలనీవాసుల యొక్క ప్రార్థన.దానికి సానుకూలంగా కమిషనర్ స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## పీర్జాదిగూడలోపలు గణనాథులను దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నతుంగతుర్తి రవి





మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు వినాయక మండపాలను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్వి ఫౌండేషన్ వ్యవస్థాపకులు తుంగతుర్తి రవి పలు గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ విఘ్నేశ్వరులను దర్శించుకొని పూజా కార్యక్రమం లో పాల్గొనడం జరిగినది. అనంతరంమండపాల్లో భక్తులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వివిధ కాలేజ్ చెందిన అధ్యక్షులు కార్యదర్శులు యువకులు మహిళలతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాన్ని భక్తులకు వడ్డించడం జరిగినది.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ శ్రీ గణనాథుని ఆశీస్సులతో పీర్జాదిగూడ అన్ని రంగాలలో మరింత వేగంగా అభివృద్ధి చెందాలన్నారు. ప్రజలతో కలిసి పనిచేస్తేనే సమాజం ముందుకెళ్తుంది. నేటి బాలలే రేపటి పౌరులు కావున యువత అభివృద్ధి దేశ అభివృద్ధి కావున దేశ సేవలో ప్రతి ఒక్క యువత ముందుండి సాగాలి. పండుగ ఏదైనా పర్యావరణాన్ని కాపాడుతూ, పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలి," అని అన్నారు.అలాగే మండపాల వద్ద భద్రతా ఏర్పాట్లు, శుభ్రత పై దృష్టి పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు కాలనీ వాసులు, యువకులు, సంఘ ప్రతినిధులు, మహిళలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# విద్యానగర్ కాలనీలో వరద ముంపు

అక్రమ నిర్మాణాలపై స్థానికుల ఆగ్రహం ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 1 కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చుంచుపల్లి మండలం, విద్యానగర్ కాలనీ పంచాయతీలో సోమవారం కురిసిన భారీ వర్షాల కారణంగా జాతీయ రహదారిపై వరద నీరు చేరడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ పరిస్థితి వాహనదారులు, విద్యార్థులు, కార్మికులు మరియు స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగించింది. ఈ సమస్యకు ప్రధాన కారణంగా అక్రమ నిర్మాణాలు మరియు చెరువుల ఆక్రమణలను స్థానికులు ఆరోపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.చెరువుల ఆక్రమణలే వరద సమస్యకు కారణంస్థానికుల ఆరోపణల ప్రకారం, నాగేశ్వర టాకీస్ సమీపంలోని చింతలచెరువు గతంలో పూర్తిగా ఆక్రమణకు గురైంది. రాజకీయ ప్రముఖులు మరియు స్థానిక పంచాయతీ అధికారుల సహకారంతో ఈ చెరువుపై భారీ భవనాలు నిర్మించారని ప్రజలు ఆరోపిస్తున్నారు. చెరువుల చుట్టూ నిర్మించవలసిన బఫర్ జోన్‌ను కూడా పట్టించుకోకుండా, బహుళ అంతస్తుల భవనాలు నిర్మించడం వల్ల వరద నీరు రహదారిపైకి చేరినట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంగా గుర్తించినప్పటికీ, అనుమతులు లేకుండా జరిగిన ఈ అక్రమ నిర్మాణాల వెనుక అధికారులు మరియు రాజకీయ నాయకుల అనైతిక సంబంధాలు ఉన్నాయని వారు ఆరోపిస్తున్నారు.ప్రజల ఆందోళన మరియు హెచ్చరికప్రస్తుత వరద పరిస్థితి ప్రజల ఆస్తులు మరియు ప్రాణాలకు ముప్పుగా మారిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఆర్థిక ప్రలోభాలకు లొంగి అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం దారుణమని, ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో మరింత తీవ్రమైన పరిణామాలు ఎదురవుతాయని హెచ్చరిస్తున్నారు. అధికారుల స్పందన కోసం ఎదురుచూపులుఈ సమస్యపై స్థానిక అధికారులు మరియు పాలనా యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, వరద సమస్యకు శాశ్వత పరిష్కారం ప్రజలు ఎదురుచూస్తున్నారు .






# సిపిఎస్ ను రద్దుచేసి ఓపీఎస్ ను పునరుద్ధరించాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ స్కీంను పునరుద్ధరించాలని టి పి టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆర్లగూడెం ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులు సిపిఎస్ ని రద్దు చేయాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ఎన్నికల హామీలు సిపిఎస్ ను రద్దు చేస్తానని చెప్పిన నేటి ప్రభుత్వం హామీలను నిలబెట్టుకోవాలని సిపిఎస్ ను రద్దు చేయాలని ఓపిఎస్ను పునరుద్ధరించాలని అన్నారు. సిపిఎస్ విధానం వల్ల అకారణంగా మరణించిన ఉద్యోగుల కుటుంబాల పరిస్థితి చాలా దారుణంగా ఉందని, ప్రభుత్వం నుండి వచ్చేటువంటి డబ్బు కుటుంబ పోషణ కూడా సరిపోవట్లేదని పిల్లల చదువులు, ఆరోగ్య సమస్యలు భారంగా మారుతున్నాయని, ఇటువంటి దుస్థితి రాకుండా ఉండాలంటే ప్రభుత్వం సిపిఎస్ ను వెంటనే రద్దుచేసి ఓ పి ఎస్ ను కొనసాగించాలని అన్నారు దీనితోపాటు ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల పెండింగ్ బిల్స్ జిపిఎఫ్ లోన్స్, టి ఎస్ జి ఎల్ ఐ లోన్స్ ,వెంటనే చెల్లించాలని పెండింగ్లో ఉన్న డి ఏ లను కూడా విడుదల చేయాలని పి.ఆర్.సి నివేదికను బహిర్గతం చేసి పిఆర్సి ని కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ప్రదర్శన లో ఏటిఏ జిల్లా ఉపాధ్యక్షులు టి. వెంకటేశ్వర్లు, టి డబ్ల్యూ టి యు నాయకులు ఏం పాపారావు, టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు కొర్స వెంకటేశ్వర్ రావు, ఏ హెచ్ ఎస్ ఆర్లగూడెం ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి కలెక్టర్ ఆదేశం

నేడు ప్రజావాణీకి 92 పిర్యాదుల స్వీకరణ హాస్టల్స్‌పాఠశాలల్లో వంటగది పరిశుభ్రంగా ఉంచాలి రంగారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 1 (ప్రజా గొంతుక:ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమవేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, డీఆర్‌ఓ సంగీత ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.కలెక్టర్ మాట్లాడుతూ %-%“ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారీగా వచ్చిన సమస్యలను తక్షణమే పరిశీలించి పరిష్కరించాలి. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలి” అని అధికారులను ఆదేశించారు.ఈరోజు ప్రజావాణిలో మొత్తం 92 ఫిర్యాదులు స్వీకరించగా, వాటిలో రెవెన్యూ శాఖకు %-% 53, ఇతర శాఖలకు %-% 39 పిర్యాదులు వచ్చినట్టు తెలిపారు.హాస్టల్స్%-%పాఠశాలల్లో పరిశుభ్రతపై దృష్టితరువాత జిల్లా అధికారులతో మాట్లాడుతూ కలెక్టర్ %-%విద్యార్థులకు అందించే ఆహారం వండే వంటగదులు తప్పనిసరిగా పరిశుభ్రంగా ఉంచాలని,నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని,అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు.అలాగే, ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలని, డూప్లికేట్ ఓటర్లను తొలగించాలని స్పష్టం చేశారు. రాబోయే గణేష్ నిమజ్జనం (సెప్టెంబర్ 6) సందర్భంగా అవసరమైన ఏర్పాట్లు చేసి ఎలాంటి అపరిశుద్ధ సంఘటనలు జరగకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, డీఆర్‌ఓ సంగీత, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహసీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# గంగమ్మ ఒడిలోకి బాల గణపయ్య



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం చర్ల మండలం పాత చర్లలో పిల్లల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన బాల గణపతినీ భక్తి శ్రద్దలతో పిల్లలు పెద్దలు డ్యాన్సులతో కోలాటాలతో వినాయక నిమజ్జన ఉత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మెడికల్ రాము మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు ఆధ్యాత్మిక భావాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈపిల్లలు బాల గణపతిని ఏర్పాటు చేసుకొని ఐదు రోజులపాటు నిత్యం పూజలు చేసి సోమవారం రోజు పెద్దల సహాయంతో భక్తిశ్రద్ధలతో,ఆట పాటలతో,భజనలతో, కోలాటాలతో ప్రశాంతంగా బాల బొజ్జ గణపయ్యను గంగమ్మ ఒడిలోకి నిమజ్జనం చేయడం జరిగింది, పిల్లలు తీర్థ ప్రసాదలను అందించారు.అదేవిధంగా.గణనాథుని కరుణాకటాక్షాలు పిల్లలపైఎల్లప్పుడూ ఉండాలని.ఈ చిన్న పిల్లల భక్త బృందానికి మంచి పేరు ప్రఖ్యాతలు రావాలని ధర్మ రక్షణ కమిటీ గణనాథుని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో చర్ల మండల ధర్మపరి రక్షణ కమిటీ పాత చర్ల భక్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# విఘ్నేశ్వరుడి ప్రత్యేక పూజ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కటారి

గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 1 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ చందోలి ముద్దుబిడ్డ. అన్న అంటే నేను ఉన్న అంటూ జనం లో కలిసి తిరిగుతూ చిన్న పెద్ద తేడా లేకుండా అందరిని ఆప్యాయంగా పలకరించే జన నాయకుడు.కటారి చంద్రశేఖర్ రావుగొల్లపల్లి మండల కేంద్రంలో రైజింగ్ స్టార్ యూత్ సభ్యుల విఘ్నేశ్వరుడి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి.అన్నదాన కార్యక్రమంలో పాల్గొని.అనంతరం విఘ్నేశ్వర యూత్ సభ్యుల గననాథుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ. మాజీ గ్రంథాలయ చైర్మన్ కటారి చంద్రశేఖర్ రావు ఈ కార్యక్రమం లో అడ్వాకెట్ విశాల్ ఆదిత్య రావు. బోన్ల నాగరాజు.బోనగిరి పవన్. సాయిరామ్.అరుణ్. అరవింద్.కట్కూరి మహేష్. సరసాని అనిల్ రెడ్డి. సిరికొండ తిరుపతి.శతల్ల వెంకటేష్. కారోబార్ మహేష్.కొల్పుల అనోజ్ పటేల్. కొండా మహేష్..గర్వాందుల మహేష్. తదితరులు పాల్గొన్నారు.



వెంకటాపురం సెప్టెంబర్ 1 ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్:ములుగు జిల్లావెంకటాపురం మండలం బెస్తగూడెం గ్రామానికి చెందిన అట్టం నరసింహరావు (42) ఆదివారం సాయంత్రం గ్రామ సమీపంలోని వాగులో చేపలు పట్టేందుకు వెళ్లాడు. అయితే తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అనుమానం తో సోమవారం ఉదయం వెతికారు. ఈ క్రమంలో వాగు వర్ధ ఆయన మృతదేహం లభ్యమైంది. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ ఘటనపై మృతుడి భార్య అట్టం రాధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెంకటాపురం ఎస్సై కె. తిరుపతిరావు తెలిపారు.



# నెక్కొండ ను మున్సిపాలిటీ చేయాలని మంత్రి పొంగులేటి కి వినతిపత్రం

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలాన్ని మున్సిపాలిటీ ఏర్పాటు చేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రిని కలిసి వినతిపత్రం అందజేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ మండలం నర్సంపేట నియోజకవర్గం లోనే ఏకైక రైల్వే స్టేషన్ ఉన్న మండలం వరంగల్ జిల్లాలోని అతిపెద్ద మండలం నెక్కొండ అయినప్పటికీ నెక్కొండ పట్టణం మున్సిపాలిటీ కావడానికి అన్ని అర్హతలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం నెక్కొండను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని హైదరాబాదులో నేడు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసిన టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి వారికి వినతిపత్రం అందజేశారు గతంలో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ప్రతిపాదనలు పంపిన నెక్కొండ పట్టణాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేయలేదని ఇప్పటికైనా ముఖ్యమంత్రి ని ఒప్పించి ఏర్పాటు చేయాలని మంత్రి ని కోరారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం02 సెప్టెంబర్2025

# ధర్మసాగర్‌లో గణేష్ నిమజ్జనం అవగాహన సదస్సు

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల పరిధిలో గణేష్ మండప నిర్వాహకులకు గణేష్ నిమజ్జనం సందర్భంగా పాటించవలసిన నిబంధనలపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఏ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గణేష్ నిమజ్జన కార్యక్రమాలు సజావుగా శాంతి భద్రతలతో సాగేందుకు నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల సూచనలను పాటించాలి నియమాలు ఉల్లంఘించిన వారిపై ఎలాంటి వెనుకంజ లేకుండా చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు ఎస్సైలు షేక్ జానీ పాషా నరసింహారావు మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం ఊరేగింపులు భక్తి భావానికి ప్రతీకలుగా నిలుస్తాయని అలాంటి సందర్భాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి నిర్వాహకుడు బాధ్యతగా వ్యవహరించాలని



సూచించారు నిబంధనలు ఇలా ఉన్నాయి నిమజ్జనం కోసం వాహనాలను నిర్వాహకులు ముందుగానే సిద్ధం చేసుకోవాలిఏసీపీ కేటాయించిన ప్రత్యేక నంబరు వాహనంపై తప్పనిసరిగా ప్రదర్శించాలి ఒక్క విగ్రహానికి ఒక్క వాహనమే అనుమతించబడుతుంది డీజే మ్యూజిక్ సిస్టమ్ వాడకూడదు వాహనాల్లో మద్యం సేవించిన వారు ఎవరూ ఉండరాదు ట్రాఫిక్‌కి ఆటంకం కలగకుండా వాహనాలను నడపాలి ప్రార్థనా స్థలాల దగ్గర వాహనాలు నిలిపి వేయరాదు ఊరేగింపులో భానసంచ వాడకూడదు పోలీసులు ఇచ్చే సూచనలు తప్పనిసరిగా పాటించాలి నిబంధనల అమలులో ప్రతి ఒక్కరు సహకరిస్తే గణేష్ నిమజ్జనం శాంతి భద్రతల మధ్య ఘనంగా జరుగుతుందని పోలీసులు పేర్కొన్నారు నిర్వాహకులు కూడా పోలీసుల పిలుపునకు సానుకూలంగా స్పందించి నిబంధనలు పాటించేందుకు అంగీకారం తెలిపారు....

# అఖండ పూజలు అందుకుంటున్న గణనాధుని లక్ష్మీ గణపతి రూపం

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 1/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం వనమా నగర్ గ్రామవాసులు గణపతి నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆరవ రోజు గణపతిని లక్ష్మీ గణపతి రూపంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు లక్ష్మీ గణపతి ఎనిమిది చేతులతో ఉంటాడు. ఈ రూపంలో ఆయన ఒక చేతిలో చిలుక, మరో చేతిలో దానిమ్మ పండు, కల్ప వృక్షం, అమృత కలశం, ఖడ్గం, అంకుశం, పాశం, శంఖం ధరించి ఉంటాడు. ఈయనను పూజించడం వల్ల లక్ష్మీ కటాక్షం, సంపద, అదృష్టం, శ్రేయస్సు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఈ రోజున భక్తులు 'ఓం శ్రీం గణపతయే నమః' అనే మంత్రాన్ని 108 సార్లు జపిస్తారు. లక్ష్మీ గణపతికి ఎరుపు మరియు తెలుపు రంగు పువ్వులు, వాటితో తయారు చేసిన దండలను సమర్పిస్తారు. నైవేద్యంగా ఖర్జూరం, దానిమ్మ, నెయ్యితో చేసిన లడ్డూలు సమర్పిస్తారు. ఈ రోజున లక్ష్మీ గణపతిని ఆరాధించడం వల్ల ఆర్థిక సమస్యలు తొలగిపోయి, సంపద వృద్ధి చెందుతుంది. జీవితంలో సుఖ సంతోషాలు, శ్రేయస్సు లభిస్తాయని నమ్ముతారు.ఆరో రోజు పూజతో గణపతిని ఆరాధించడం వల్ల ఆయన భక్తుల జీవితంలో ఉన్న అడ్డంకులను తొలగించి, సిరి సంపదలు, సౌభాగ్యాలను ప్రసాదిస్తాడు అని భక్తుల నమ్మకం ఈ సందర్భంగా వనమా నగర్ లో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు అచ్చ నాగరాజు,టూ టౌన్ ఎస్సై కిషోర్, మాజీ ఎంపీటీసీ అచ్చ నాగమణిఐ ఎన్ టి యు సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, ఎర్లు నాగయ్య,సొప్పరి మల్లికార్జున్, గంగారామ్, ముద్దంగుల శ్రీను,తేపర్ల కుమార్, వై శ్రీనివాస్ రెడ్డి, కేకే. శ్రీను, కూనెం శ్రీనివాస్,ఆదిరెడ్డి వెంకన్న, ముగితె కరుణాకర్, మన్నె శ్రీనివాస్, ఎస్.కె నసీర్మ మన్న అప్పారావు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# 11న కేటీఆర్ పర్యటనను జయప్రదం చేయండి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: ఈనెల 11 వ తేదీన భద్రాచలంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ పార్టీ దుమ్ముగూడెం మండల కన్వీనర్ కనితి రాముడు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం లక్ష్మీ నగరంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కన్వినర్ కణితి రాముడు మాట్లాడుతూ ఈనెల 11 వతేదీన భద్రాచలం లో పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అధ్యక్షతన జరిగే భద్రాచలం నియోజకర్గ సమీక్ష సమావేశం నకు పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు ముఖ్య అతిథిగా విచ్చేయుచున్నారని తెలిపారు. ఈ సమావేశం లో ముఖ్యంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నిర్మాణం, పార్టీ నాయకులకు దిశ, నిర్ధేశం చేసేందు నిర్వహించే ఈ సమావేశం అత్యంత కీలకమైనదని, పార్టీలోని పలు అంశాలపై సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. కావున మండలం లోని పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, పిఎసిఎస్ డైరెక్టర్ లు, మహిళ సంగ నాయకులు, యువజన, విద్యార్థి సంగ నాయకులు, పార్టీ అభిమానులు, మండలపార్టీ శ్రేణులందరు 11వతేది గురువారం నాడు ఉదయం 8 గంటలకు లక్ష్మీనగరం లోని పార్టీకార్యలయం నకు చేరుకొని పార్టీకార్యలయం నుండి భద్రాచలం వీరభద్ర పంక్షన్ హాలునందు జరిగే సమావేశం వరకు జరిగే మోటార్ సైకిల్ ర్యాలీ లో పాల్గొని, అనంతరం జరిగే పార్టీ సమీక్ష సమావేశం కార్యక్రమాన్ని జయప్రదం చేవాలసిందిగా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ కో- కన్వినర్ ఎండి. జానిపాషా, పార్టీ భద్రాచలం నియోజకవర్గ లీగల్ సెల్ అద్వైజర్ కొత్త మల్లేశ్వరావు, పార్టీ సీనియర్ నాయకులు వాగే వెంకటేశ్వరరావు, దామెర్ల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సరియం సీతారాం, మాజీ ఉపసర్పంచ్ కొరసా నరసింహారావు, పార్టీ బిసి సెల్ నాయకులు తంత్రపల్లి వెంకటేటేశ్వరరావు, యూత్కమిటి నాయకులు జిలకర గంగరాజు తదితరులు పాల్గొన్నారు.




# స్థానిక సంస్థలు ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేస్తా.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 1 : మెదక్ జిల్లా. శివంపేట మండలం, లచ్చిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పరి ఆంజనేయులు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం వస్తే తప్పకుండా పోటీ చేస్తానని పత్రికా ప్రకటనలో తెలిపారు. పుట్టిన ఊరుకు సేవ చేయాలని దృక్పథంతో అనేక సంక్షేమ కార్యక్రమాలను తన సొంత నిధులతో ఎప్పటికప్పుడు చేస్తూ గ్రామ ప్రజల ఆదర విమానాలు పొందుతున్న వ్యక్తిగా చెప్పుకోవచ్చు. సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే పార్టీలకు అతీతంగా కులాలకు అతీతంగా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు.



# వ్యక్తి మృతి కేసు నమోదు

వలిగొండ సెప్టెంబర్ 1 ప్రజా గొంతుక వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన చెరుక శ్రీను ఆదివారం గ్రామానికి చెందిన చెరువు వద్ద శ్రీను తో పాటు చెరుకు విక్రమ్ చెరుకు యాదగిరి తో కలిసి చెరువు కు కాపలుగా వెళ్లారు అప్పటికే శ్రీను ఆహారం లేక నీరసంగా ఉండి విక్రమ్ యాదగిరిలతో మీరు చెరువు చుట్టూ తిరగండి అని చెప్పినట్లు వారు తెలిపారు తిరిగి మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు వారు తిరిగి వచ్చేసరికి చెట్టు కింద పడి ఉండడం చూసి మృతుని తల్లికి సమాచారం అందించక వచ్చి చూసేసరికి మృతి చెందినట్లు మృతుని తల్లి చెరుక గంగమ్మ తెలిపింది మృతుడు శ్రీను వయసు 35 సంవత్సరాలు గంగమ్మ.ఇచ్చిన ఫిర్యాదు మేరకు వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పలు వినాయకులను దర్శించుకున్న కంచర్ల కృష్ణమాచారి,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ రామచంద్రపురం సెప్టెంబర్ 01,వినాయక నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు మరియు కే కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ చైర్మన్ కంజర్ల కృష్ణమూర్తి చారి వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఎల్ఐజీ భారతి నగర్ ఉత్సవ కమిటీ వినాయక మండపాన్ని దర్శించుకుని వినాయకుని విగ్రహం కొరకు 10,022 రూపాయలు విరాళంగా అందించారు, మరియు రామచంద్రపురం బొంబాయి కాలనీ, వార్ యువసేన వినాయకుని దర్శించుకుని యువసేన సభ్యులకు 5,000 రూపాయల చెందాను అందజేశారు, మరియు కీర్తి మహల్ రావణ్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో అన్న ప్రసాదం కొరకు 5,000 చెందాను అందజేశారు, ఎల్ఐజి కాలనీ వాయుసేన యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో అన్న ప్రసాదం కొరకు 5,000 చెందాను అందజేశారు, ఈ కార్యక్రమంలో సునంద కృష్ణమూర్తి, రాజేందర్ చారి, సాయి వెంకట హర్షా చారి, అనిత ,శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ వినాయక నవరాత్రులను ఎంతో ఉత్సాహంగా నిర్వహిస్తున్న యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందించి, ఆ వినాయకుని దయతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు.





# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట సెప్టెంబర్ 1 /హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు సోమవారం మండల కేంద్రంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన చేపట్టారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశ ప్రధానికి ఆయా దేశ అధ్యక్షులు ప్రజలు నీరాజనం పడుతుంటే రాహుల్ గాంధీ దేశ ప్రధానిపై వారి తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారుబహిరంగ క్షమాపణ చెప్పక పోతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల నరహరిశెట్టి రామకృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాకుల మొగిలి మాట్లాడుతూదేశాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాలు మేము సహించము." అని మండిపడ్డారు.ప్రధానమంత్రి గారి గౌరవాన్ని కాపాడే దిశగా, కాంగ్రెస్ పార్టీ తప్పుదారి పట్టించే రాజకీయాలను నిలువరించే దిశగా బీజేపీ ఉద్యమం కొనసాగుతుంది." అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు,మండల ఉపాధ్యక్షులు కోమటి రాజశేఖర్, పోల్ మహేందర్, మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి,మండల కార్యదర్శిలు మేకల సుమన్, జొన్నొత్తుల జీవన్ రెడ్డి, భూత్ అధ్యక్షులు కడారి చంద్రమౌళి, బాసని నవీన్, ముల్కనూరి వెంకటేష్,గొండ శ్రీనివాస్, నాతి విద్యాసాగర్, పున్నం సాంబయ్య, ఎర్ర తిరుపతిరెడ్డి, కొంగరి సుధాకర్, కన్నెబోయిన రమేష్,రాజోజు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# చౌటుప్పల వ్యాప్త ప్రజా సమస్యలను పరిష్కరించాలి

బూర్గు కృష్ణారెడ్డి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల మండల వ్యాప్తంగా ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చౌటుప్పల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు అధ్యక్షతన చౌటుప్పల తహసిల్దార్ కార్యాలయం ముందర సోమవారం రోజున మహా ధర్నాలినిర్వహించడం జరిగింది.ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా బూరుగు కృష్ణారెడ్డి విచ్చేసి మాట్లాడుతూ ఎన్నికల ముందు బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఓడ దాటినాక ఓడ మల్లయ్య ఓడదాటగానే బోడ మల్లయ్య అనే విధంగా అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల మీద దృష్టి పెట్టక ఇక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో ప్రత్యేక అధికారుల పాలన, మరియు పాలకుల మొద్దు నిద్ర వల్ల సాగు, త్రాగునీరు, విద్య, వైద్యం, విషపూరితమైన కాలుష్యం, భూ సమస్యలు, రహదారులు, డ్రైనేజీ, సిసి రోడ్లు లాంటి సమస్యలు మరియు పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, మరుగుదొడ్ల నిర్మాణం, గృహజ్యోతి, మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,అనేక సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందక ప్రజలు ఇబ్బంది గురవుతున్నారని అన్నారు. జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా మాట్లాడుతూ. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించలేదని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన సేవలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ మాట్లాడుతూ చౌటుప్పల్ లో 100 పడకల ఆసుపత్రిని నిర్మాణం పూర్తి చేసి వైద్య సేవలు అందించాలని అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని సర్వీస్ రోడ్లను త్వరగా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య మాట్లాడుతూ. చౌటుప్పలకు గోదావరి కృష్ణా జలాలను అందించాలని డిమాండ్ చేశారు. భూభారతిలో రైతుల సమస్యలను పరిష్కరించి పట్టా పాస్ పుస్తకాలను ఇవ్వాలని కోరారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ మాట్లాడుతూ. స్థానిక పరిశ్రమలలో అర్హులైన వారందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం చౌటుప్పల తహసిల్దార్ కి సమస్యల వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అవ్వరీ రామేశ్వరి, ఆదిమూలం నందీశ్వర్, చింతల సుదర్శన్, తడక మోహన్, బత్తుల దాసు, చీర్క సంజీవరెడ్డి, పొట్ట శ్రీను, భోజ యాదయ్య, బాలరాజు, సప్పిడి శ్రీనివాసరెడ్డి, పర్ని ధర్మారెడ్డి, తూర్పునూరు మల్లేష్ , కందగట్ల ఆనంద్, ఆకుల ధర్మయ్య, పల్లె శివ, పుల్లయ్య, చేవ గోనివెంకటేష్, కొండే శ్రీశైలం, శ్రీనివాస్ రెడ్డి, చికూర్ ఈ దయ, తదితరులు పాల్గొనడం జరిగింది.





# గ్రామ దేవతల వద్ద కుమ్మర్లను పూజారులుగా నియమించాలి- సిలివేరు శ్రీనివాస్

చౌటుప్పల్: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామాలలో గ్రామదేవతల వద్ద కుమ్మరి కులస్తులను పూజారులుగా నియమించాలని చౌటుప్పల్ మండల కుమ్మరి సంఘం కన్వీనర్ సిలివేరు శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఉన్న తంగడపల్లి గ్రామంలో నూతన గ్రామ కమిటీని మండల కో కన్వీనర్ తాడూరి వెంకటేష్, తీగుళ్ల నరసింహ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా సిలువేరు వెంకటేశం(బిగ్ బజార్) ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ... కుమ్మరి సంఘం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన ఎంపికకు సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా సిలువేరు శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా సిలువేరు ముత్యాలు, చంద్రకాంత్, గౌరవ అధ్యక్షులుగా సిలువేరు కృష్ణ, సలహాదారులుగా సిలువేరు నరసింహ, ఊషయ్య, శంకరయ్య, కోశాధికారిగా సిలువేరు ముత్యాలు, కార్యవర్గ సభ్యులుగా సిలువేరు నరసింహ, గాలయ్య, నగేష్, సత్తయ్య, వినయ్ కుమార్, ముత్యాలు, సిలువేరు వీరయ్య, సత్తయ్య, సత్యనారాయణ, నీలిగొండ యాదయ్య, లింగస్వామి, బొడ్డుపల్లి రాజు, మల్లేష్ తదితరులు ఉన్నారు. నూతన కమిటీ ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ.... కుమ్మరి వృత్తి పని పాటుదారులకు ఉచితంగా మట్టిని అందించాలని కోరారు. 57 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి వృద్ధాప్య పింఛన్లు అందించాలని అన్నారు. కుమ్మర్లు రాజకీయంగా, ఆర్థికంగా, విద్యలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కుమ్మరి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

వనిత క్లబ్ ఆధ్వర్యంలో నకిరేకంటి నాగమణి క్యాటరర్ సహకారంతో అన్న ప్రసాద వితరణ ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 1) సూర్యాపేట:వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి మాట్లాడుతూ అన్ని దానముల కన్నా అన్నదానం ఉత్తమమైనది అని అన్నారు. వాసవి వారోత్సవాల్లో భాగంగా వ్యవస్థాపకులు కెసి గుప్త జయంతి సందర్భంగా వనిత క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ రామలింగేశ్వర దేవాలయం విద్యానగర్ నందు నకిరేకంటి నాగమణి క్యాటరర్ వారి సహకారంతో 200 మందికి అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐఇసీ ఆఫీసర్ తోట శ్యాం ప్రసాద్ , క్యాబినెట్ సెక్రటరీ బికుమల్ల కృష్ణ, ఆర్ సి తోణుకునూరి సంతోష్, గోసేవ డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ మిట్టపల్లి రమేష్, జూలకంటి నాగరాజు, సెక్రటరీ పాలవరపు భవాని, ట్రెజరర్ లకుమారపు పద్మజ, వైస్ ప్రెసిడెంట్ ఊటుకూరి కవిత, వాసవి వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.













# శ్రీ హనుమానప్ యూత్ వినాయకుని వద్ద మహాఅన్నప్రసాదం

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) ఆగస్ట్:01:: మద్దూరు న్యూస్:: గాగిల్లాపూర్ గ్రామం(జానకీపురం), శ్రీ హనుమానప్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా అయిదవ రోజు ఆదివారం నాడు "మేక సుధర్మ సుజాత" దంపతులు, అన్నదాతలుగా వ్యవహరించగా, వారి అధ్వర్యంలో గణేశుడికి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు చేసి, అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొంగోని సురేష్ గౌడ్ హాజరయ్యారు. అదేవిధంగా గ్రామ ప్రజలు, వివిధ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో విచ్చేసి, అన్నదాన ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా మేక సుధర్మ మాట్లాడుతు, నవరాత్రోత్సవాల్లో భాగంగా, ప్రతిరోజూ జరిగే పూజా కార్యక్రమంలో హిందూ బంధువులందరూ పాల్గొని ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు, ఆ వినాయక స్వామి ఆశీస్సులతో ప్రజలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా అన్నీ శుభాలే కలగాలని, అందరు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని, కోరుకున్నట్లు తెలియజేశారు. అన్నదానం చేసిన దాతలు చల్లగా ఉండాలని, మరిన్ని మంచి కార్యక్రమాలు చేయాలని భక్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ హనుమానప్ యూత్ సభ్యులు, మరియు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మోకు ఉదయ్ రెడ్డి, మాజి ఉప సర్పంచ్ మేక గోపాల్, కాంగ్రెస్ మండల పార్టీ సీనియర్ నాయకుడు ఇట్టబోయిన కనకచంద్రం, పైసా బాలకృష్ణ, కనకయ్య,స్వామి,ప్రశాంత్, ఏలూరి సాయి రామ్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా భారీ నిరసన బైక్ ర్యాలీ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను గాలికొదిలేసి, కేవలం కాళేశ్వరం కమిషన్ల పేరిట కేసీఆర్ ని ఇబ్బంది పెట్టడానికి రాజకీయ కక్షతో వ్యవహరిస్తున్న నేపథ్యంలో %-%మునుగోడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో చౌటుప్పల్ లో భారీ నిరసన బైక్ ర్యాలీ నిర్వహించబడింది.వందలాది మంది కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై గళమెత్తారు.అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ పీసీ ఘోష్ ఇచ్చిన 600 పేజీల నివేదికను కేవలం 60 పేజీలుగా మార్చి, కేసీఆర్ గారిపై తప్పుడు ఆరోపణలు మోపడం పై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడం మానేసి, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రాజకీయ ప్రతీకారానికి పరిమితమైపోయింది.రైతులు ఎరువుల కోసం, యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తప్పుడు ఆరోపణలతో కేసీఆర్ గారిని ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా పెట్టుకుంది.పీసీ ఘోష్ నివేదికను తారుమారు చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ నిజాన్ని దాచిపెట్టాలని చూస్తోంది.తెలంగాణ ప్రజలతో కలిసి ఈ అన్యాయానికి వ్యతిరేకంగా మా పోరాటం మరింత ఉధృతం అవుతుంది" అని గట్టిగా హెచ్చరించారు.



# ఘనంగా నూతనవస్త్రలంకరణవేడుక

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండల కేంద్రం స్థానిక ఎస్సీ కాలనీ నందు స్థానిక సంఘ కాపరి తోటపల్లి రమేష్ భాగ్యలక్ష్మి దంపతుల కుమారులు.. చి " అఖిలేష్, చి" సుభాష్ లకు పంచ కట్టు వేడుక మరియు కూతురు చి " లేఖన కు ఓణీల వేడుక నాయనమ్మ తాతయ్య తోటపల్లి కోటేశ్వరరావు (లేటు) వజ్రమ్మ, అమ్మమ్మ తాతయ్య అంతోటి వెంకటేశ్వర్లు- ముత్యాలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేనమామ అంతోటి శివ దంపతులు, బాబాయిలు పోతయ్య దంపతులు, తాతారావు దంపతులు, మరియు ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ ఇరుగు పుల్లారావు దంపతులు, స్థానిక గ్రామ దీపిక జానుపాటి రేణుక, రమేష్ భాగ్యలక్ష్మి దంపతుల శ్రేయోభిలాషులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# వినాయకుడి సన్నిధిలో కుంకుమార్చన లోపాల్గొన్నమహిళలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ సోమవారం రోజున చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో విద్యానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో ప్రతిష్టించిన వినాయకుడి సన్నిధిలో మహిళలు కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళ గౌరీ పూజను కుమారి ముత్యాల నిత్య సిరి చేతుల మీదుగా ప్రారంభించారు. గౌరమ్మను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. వాయినాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పండుగలు ఆధ్యాత్మికత తో పాటుగా ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. ప్రజలంతా కలిసికట్టుగా పండుగలను జరుపుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు ముత్యాల రామనరసమ్మ, అయ్యాడపు అజిత, ముటుకుల్లోజు నీరజ, వనం మమత, బొడ్డు నిర్మల, కొంపల్లి లక్ష్మి ,దాడి పద్మ, బొబ్బిళ్ళ సుజాత, ముత్యాల ప్రేమలత, మండలోజు అమృత, దండం నవనీత, దాసోజు దివ్య, సూరోజు శోభారాణి, కందగట్ల శశికళ, చింతల రసజ్ఞ, అనిత, గర్దాసు వాణి, ఝాన్సీ, అదేవిధంగా విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ పాలకవర్గం, వినాయక ఉత్సవ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డుల పంపిణీ

కులకచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర కొత్త రేషన్ కార్డులు పంపిణీ, పంచాయతీ కార్యదర్శి ఎంపిఓ భాస్కర్,ఆర్ఐ రవీందర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోల్సని భీంరెడ్డి,ఇందిరమ్మ కమిటీ కన్వీనర్ సుంకిరెడ్డి కృష్ణ రెడ్డి,మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ చెలిమిళ్ల ఆనందం,మాజీ వార్డ్ మెంబెర్,రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్,రికార్డు అసిస్టెంట్ పావని,గ్రామ పెద్దలు రాములు,ఐలగారి కృష్ణయ్య,కారోబార్ దండు వెంకటయ్య,యాదయ్య,మహిళలు సత్యమ్మ,రాధమ్మ,లావణ్య,పద్మ, మొదలగు వాళ్ళు పాల్గొనడం జరిగింది.



# సింగరేణి ఉద్యోగులకు పదోన్నతులు

ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 1 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఏరియాలోని సింగరేణి (ఎన్.సి.డబ్ల్యూ.ఎ) ఉద్యోగులకు సోమవారం పదోన్నతులు అందజేశారు. 2025 సెప్టెంబర్ 1 నాటికి అర్హత కలిగిన 35 మంది ఉద్యోగులకు కేడర్ స్కీమ్/టైమ్ బౌండ్ ప్రమోషన్ ఉత్తర్వులను ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు తన కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా జీఎం షాలేం రాజు మాట్లాడుతూ, ప్రతీ సంవత్సరం మార్చి, సెప్టెంబర్ నెలల్లో కేడర్ స్కీం ప్రమోషన్లు అందజేస్తామని తెలిపారు. ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తూ, తమ నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. కంపెనీ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని, కేటాయించిన పనులను భద్రతా ప్రమాణాలతో పూర్తి చేయాలని కోరారు. పదోన్నతులు పొందిన ఉద్యోగులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లిలోని జేవీఆర్ఓసీ, కిష్టారం ఓసీలలో పనిచేస్తున్న అర్హత కలిగిన ఉద్యోగులకు ఆయా ప్రాజెక్ట్ ఆఫీసర్లు ఎన్.వి.ఆర్. ప్రహ్లాద్, ఎం.వి. నరసింహారావు ప్రమోషన్ ఉత్తర్వులను అందించారు.ఈ కార్యక్రమానికి ఏ.ఐ.టీ.యూ.సి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, ఐ.ఎన్.టీ.యూ.సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఏరియా ఇంజనీర్ కె. సూర్యనారాయణ రాజు, డి.జి.ఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, పద్మావతి ఖని ఏజెంట్ రామ్ భరోస్ మహతో, డి.వై.పీ.ఎం జి. హరీష్, ఇతర విభాగాల అధిపతులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

మంగళవారం02 సెప్టెంబర్2025

# వినాయక నిమజ్జనం తదితర అంశాలపై అధికారులతో సమీక్ష..

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం వైభవోపేతంగా గణేష్ నిమజ్జన ఉత్సవాల నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ వేణు, పెద్దపల్లి డిసిపి కరుణాకర్ లతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వినాయక నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలోని 4 పట్టణ ప్రాంతాలలో నిమజ్జనం కొరకు మున్సిపాలిటీ స్థాయిలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాల నిమజ్జనం ఎక్కడ జరుగుతుందో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ట్రాఫిక్ నియంత్రణ, నిమజ్జనం పాయింట్ల వద్ద ఏర్పాట్లు తదితర అంశాల్లో ముందస్తు ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. గణపతి విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడ విద్యుత్ షాక్ గురి కాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. హైదరాబాద్ లో ఇటీవల జరిగిన దుర్ఘటన దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు స్వీయ నియంత్రణ పాటించాలని అన్నారు.పెద్దపల్లి జిల్లాలో ఉన్న పెద్ద నిమజ్జన పాయింట్లు వద్ద అవసరమైన బ్యారికేడ్ల, క్రేన్లు, విద్యుత్ సరఫరా, త్రాగునీరు, లైటింగ్ ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అన్నారు. నిమజ్జనం సందర్భంగా జిల్లాలో ఎక్కడ మద్యం అమ్మడానికి వీలు లేదని, మధ్య నిషేధం కట్టు దిట్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నిమజ్జనం పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, 3 షిఫ్టుల్లో పారిశుధ్య సిబ్బంది నియమించి పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద క్రేన్ లలో అదనపు డ్రైవర్ లు, క్రైయిన్ మరమ్మత్తు చేసే మేకానిక్ లను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. నిమజ్జనం రోజు నాడు ఉదయం క్రెయిన్ లు సిద్దంగా ఉండాలని అన్నారు. విగ్రహాల తరలింపు సమయంలో అడ్డు వచ్చే చెట్టు కొమ్మలను తొలగించాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద అవసరమైన మేర గజ ఈత గాళ్ళ ను షిఫ్టుల వారిగా నియమించాలని, స్విమ్మర్స్ తో ముందుగానే చర్చించి వారికి షిఫ్టు వివరాలు తెలియజేయాలని అన్నారు. గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఎత్తైన విగ్రహాల తరలింపు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. విగ్రహాల తరలింపుకు అడ్డు వచ్చే ఇంటర్నెట్, టీవీ కేబుల్ లను సరి చేయాలని అన్నారు.డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ, నిమజ్జనం రోజు ఊరేగింపు కార్యక్రమం, చివరి పూజ సూర్యాస్తమం కంటే ముందే ప్రారంభించాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో 2500 విగ్రహాలు, మంచిర్యాల నుంచి మరో 2 వేల విగ్రహాల వరకు గోదావరి బ్రిడ్జిపై వస్తాయని అంచనా ఉన్నట్లు తెలిపారు. నిమజ్జనం నాడు విగ్రహం తరలించే వాహనాలు ముందుగా బుక్ చేసుకోవాలని, విగ్రహం తరలించే రూట్ మ్యాప్ ఫైనల్ చేసుకోవాలని అన్నారు. వినాయక మండపం సమీపంలో ఎక్కడైనా మద్యం బెల్ట్ షాపు ఉంటే మద్యం విక్రయాలను కంట్రోల్ చేయాలని, అబ్కారీ శాఖ అధికారులు బెల్ట్ షాపుల సమాచారాన్ని తక్షణమే పోలీసులకు అందించాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.మున్సిపల్ కార్పొరేషన్, ఉత్సవ సభ్యులు, పోలీస్ అధికారులు సమన్వయంతో నిమజ్జన సమయంలో రూట్ మ్యాప్ ఫైనల్ చేయాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ వద్ద త్రాగునీటి సరఫరా సమృద్ధిగా అందుబాటులో ఉండాలని అన్నారు. ఆర్టిసి నుంచి డ్రైవర్లు, మేకానిక్ అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరపడానికి సంపూర్ణ సహకారం పోలీస్ శాఖ నుంచి అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, ఏసిపి లు , సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గోన్నారు.







# పెట్టుబడుల పెన్షన్ వద్దు పాత పెన్షన్ ముద్దు

అధ్యక్షుడు గిరి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- ఉద్యోగుల మలిదశ భవిష్యత్తును షేర్ మార్కెట్ బారిన పడేసే కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) రద్దు చేసి, పాత పెన్షన్ విధానం (ఓపిఎస్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ సచివాలయ ఉద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం సచివాలయం పరిసరాల్లో ర్యాలీ జరిగింది. అధ్యక్షుడు గిరి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ ల పిలుపు మేరకు ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి బాహుబలి గేట్ నుండి సౌత్ ఈస్ట్ గేట్ వరకు నినాదాలు చేస్తూ ముస్తాబయ్యారు. “సిపిఎస్ రద్దు చేయాలి %-% ఓపిఎస్ అమలు చేయాలి” అంటూ ఒక్కసారిగా సచివాలయ ప్రాంగణం నినాదాలతో మార్మోగిపోయింది. అధ్యక్షుడు గిరి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ మాట్లాడుతూ “2004 సెప్టెంబర్ నుండి అమల్లోకి తెచ్చిన సిపిఎస్ వల్ల ఉద్యోగుల మలిదశలో ఆర్థిక భద్రత పూర్తిగా లేకుండా పోయింది. షేర్ మార్కెట్ ఆధారంగా ఉండే పెన్షన్ విధానం జీవన భద్రతను ఇవ్వలేదని అనుభవమే నిరూపిస్తోంది. తాజాగా కేంద్రం ప్రకటించిన యునైటెడ్ పెన్షన్ స్కీమ్ కూడా అసంపూర్ణమైనదే. ఆ పథకం ఉద్యోగుల అవసరాలను తీర్చలేనిది. కాబట్టి వెంటనే సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరించకపోతే ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తాం” అని హెచ్చరించారు. ఈ ర్యాలీకి పెద్ద సంఖ్యలో సచివాలయ ఉద్యోగులు హాజరయ్యారు.“పాత పెన్షన్ విధానం ఉద్యోగులకు గౌరవప్రదమైన మలిదశ జీవితాన్ని హామీ ఇస్తుంది. ఓపిఎస్ అమలు తప్పనిసరి. మా డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిగణనలోకి తీసుకోవాలి” అని డిమాండ్ చేశారు.అసోసియేషన్ అధ్యక్షుడు గిరి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ ర్యాలీకి హాజరైన ఉద్యోగులు, సహకరించిన సభ్యులు, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.




# నారాయణగిరి గ్రామంలో మహిళ మిస్సింగ్

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల పరిధిలోని నారాయణగిరి గ్రామంలో ఓ మహిళ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురవుతున్నారు వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన వక్కల సుమలత 40 సంవత్సరాలు భర్త వక్కల రాజు వృత్తి వ్యవసాయం తేదీ 30.08.2025 ఉదయం ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు కుటుంబ సభ్యులు స్వగ్రామం పరిసర ప్రాంతాల్లో ఎంతో వెతికినా ఆమె ఆచూకీ తెలియలేదు ఈ నేపథ్యంలో సుమలత భర్త వక్కల రాజు తన భార్య కనిపించకపోవడంతో ఆందోళన చెందుతూ ధర్మసాగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు పోలీసులు మాట్లాడుతూ ఈ మహిళ ఆచూకీ తెలిసినవారు వెంటనే సమాచారం అందించాలి ప్రతి సమాచారం దర్యాప్తుకు కీలకమవుతుంది అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు సమాచారం అందించవలసిన ఫోన్ నంబర్లు ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ 8712685010 8712685127 8712584494 ఈ సంఘటనతో గ్రామంలో ఆందోళన నెలకొంది. కుటుంబ సభ్యులు సుమలత క్షేమంగా తిరిగి రావాలని కన్నీటి పర్యంతమవుతున్నారు....



# గుంతల రహదారికి చెక్ గంతుల రహదారి వైపు అడుగు!

షాద్‌నగర్%-%లాల్‌పహాడ్ రోడ్డుకు రూ.60 లక్షల మరమ్మత్తులు ప్రారంభంఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో పనులు %-% కాంగ్రెస్ నేత పురుషోత్తం రెడ్డిషాద్‌నగర్, సెప్టెంబర్ 1(ప్రజా గొంతుక) ఏళ్ల తరబడి గుంతలతో నిండిపోయి ప్రజల నరకయాతనకు కారణమైన షాద్‌నగర్%-%లాల్‌పహాడ్ ప్రధాన రహదారి చివరకు అభివృద్ధి దిశగా కదిలింది. వర్షాకాలంలో బురద, ఎండల్లో దుమ్ముతో శ్రమజీవుల జీవనాన్ని కష్టతరం చేసిన ఈ రహదారి మరమ్మత్తులకు సోమవారం నాడు శ్రీకారం చుట్టారు. ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో రూ.60 లక్షల నిధులతో పనులు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేగడి చిలకమర్రి , మాజీ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో ఈ పనులు ప్రారంభమవడం శుభప్రారంభం. ప్రజలు ఏళ్ల తరబడి ఈ రహదారిపై నరకం అనుభవించారు. ఆలస్యమైనా ప్రభుత్వం స్పందించి నిధులు కేటాయించడం సానుకూలం. కానీ గుంతలు పూడ్చడమే అభివృద్ధి కాదు. మళ్లీ గుంతలు పుడకుండా నాణ్యతతో పనులు జరగాలి. అప్పుడే నిజమైన అభివృద్ధి అంటాం” అని ఘాటుగా వ్యాఖ్యానించారు.మాజీ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ “గ్రామీణ రోడ్లే ప్రజల ఊపిరి. రైతు పంటను మార్కెట్‌కు తీసుకెళ్లాలన్నా, విద్యార్థి పాఠశాలకు వెళ్లాలన్నా, ఉద్యోగి పట్టణానికి వెళ్లాలన్నా రోడ్డు తప్పనిసరి. ఈ పనులు శాశ్వత పరిష్కారంగా మారాలి. లేకుంటే మళ్లీ ప్రజలు ఇబ్బందులు పడాల్సిందే” అని హెచ్చరించారు. స్థానిక ప్రజలు కూడా పనులు ప్రారంభమైనందుకు ఆనందం వ్యక్తం చేస్తూ “ఇన్నేళ్లుగా ప్రమాదకరంగా ప్రయాణించాం. ఇప్పుడు అయినా సమస్యకు చెక్ పడుతుందనుకుంటున్నాం” అని అన్నారు.ఆర్ అండ్ బీ అధికారులు మాట్లాడుతూ “పనుల నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండదు. మరమ్మత్తుల తర్వాత రహదారి విస్తరణ, డ్రైనేజీలు, సైడ్ కెనాల్స్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. త్వరలో పరిసర రహదారుల అభివృద్ధి కూడా కొనసాగుతుంది” అని వివరించారు.







# గంగమ్మ ఒడిలోకి బాల గణపయ్య

ప్రజాగొంతుక (మెదక్ సెప్టెంబర్ 01)మెదక్ మండలం పేరూరు గ్రామంలో స్నేహ గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన బాల గణపతినీ భక్తి శ్రద్దలతో పిల్లలు పెద్దలు డ్యాన్సులతో కోలాటాలతో వినాయక నిమజ్జన ఉత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఈపిల్లలు బాల గణపతిని ఏర్పాటు చేసుకొని ఐదు రోజులపాటు నిత్యం పూజలు చేసి సోమవారం రోజు పెద్దల సహాయంతో భక్తిశ్రద్ధలతో,ఆట పాటలతో,భజనలతో, కోలాటాలతో ప్రశాంతంగా బాల బొజ్జ గణపయ్యను గంగమ్మ ఒడిలోకి నిమజ్జనం చేయడం జరిగింది, పిల్లలు తీర్థ ప్రసాదలను అందించారు.





# గణనాధునికి కి ప్రత్యేక పూజలు

ఘనంగా అన్నదాన కార్యక్రమం ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ప్రతి పనిలో విఘ్నాలను తొలగించి విజయం సిద్ధించేలా ఆశీర్వదించే స్వామి విఘ్నేశ్వర స్వామి అని చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ గౌడ్ తెలిపారు.చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డులో, శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రక్కన శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాత్రికేయులు ప్రతిష్టించిన వినాయక విగ్రహానికి చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ గౌడ్- వాణి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏసిపి మధుసూదన్ రెడ్డి, సిఐ మన్మధకుమార్, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కాటి నిరంజన్ గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సంద గళ్ళ సతీష్ గౌడ్, మాజీ గ్రంధాలయ చైర్మన్ ఉడుగు మల్లేష్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బడుగు మాణిక్యం, బిఆర్ఎస్ యువజన నాయకులు తోర్పునూరి నరసింహా గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు తొర్పునూరి రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కంపెనీ ప్రతినిధుల తో మాట్లాడి ధర తగ్గింపు...

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ప్రస్తుతం యూరియా కోరుతూ ఉన్న నేపథ్యంలో వానాకాలం సీజన్ లో రైతులు నానో యూరియా ను పెద్ద ఎత్తున వినియోగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు సౌకర్యార్థంగా ఉండేందుకు యూరియా కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి ధర రూ.250 ఉన్న యూరియాను రూ.150 రూపాయలకే ఇప్పించేలా (సుమారు 75 రూపాయలు తగ్గింపు) చేయడం జరిగిందని ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుత వానాకాలం సీజన్ లో ప్రభుత్వము యూరియా బస్తాలు అధికంగా సరఫరా చేసినప్పటికీ కొంత మంది రైతులు ముందస్తు కొనుగోలు చేసి నిల్వ చేసుకోవడం వల యూరియా కొరత ఏర్పడుతుందని అన్నారు. రైతులు డిఏపి పొటాష్ ఎరువులు వాడకుండా యూరియా నే విపరీతంగా వాడుతున్నారని, దీని వలన పంట, నేల మరియు వాతావరణము ఏర్పడుతుందని, యూరియా బస్తాలు వేసేటప్పుడు పొలం బురద పదను ఉండాలని, కాని అందరు అందరి రైతులు పొలంలో నీరు ఉన్నప్పుడే యూరియా చళ్ళుతున్నారని, ఇలా చల్లడం వలన, మొక్కకు నత్రజని పోషకం అందక పోవడం తో ఇక రైతు విపరీతమైన డోస్ పెంచి వాడుతున్నారని కలెక్టర్ తెలిపారు. వరిలో ఒక ఎకరానికి నాలుగు నుంచి ఐదు బస్తాలు వాడుతున్నారని, ఇది చాలా ప్రమాదకరమైన విషయమని అన్నారు. యూరియాను అందరూ అధిక మొత్తంలో వాడడం ముందస్తుగా కొనుగోలు చేసుకోవడం వల్ల కృత్రిమ ఏర్పడి చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. యూరియా కొరత సమస్య పరిష్కారానికి ఉత్తమమైన మార్గమే నానో యూరియా( ద్రావ రూపంలో ఉంటుంది )వాడకమని, దీన్ని పంట పై బాగా ఆకులు తడిసెటట్లుగా పిచికారి చేస్తే సరిపోతుందని, చేతి పంపు /పవర్ స్ప్రేయర్ తో గాని డ్రోన్ తో గాని పిచ్చికారి చేసుకోవచ్చు మెల్లగా ఎక్కువ రోజులు పని చేసి అధిక దిగుబడులు ఇస్తుందని అన్నారు.వరిలో రెండో డోసు, మూడో డోసు కొరకు ఈ నానో యూరియా వాడి మంచి ఫలితాలు పొందవచ్చుని, జిల్లాలో ప్రభుత్వ చోరువతో ఇట్టి నానో యూరియాం 500 ఎంఎల్ బాటిల్లు 150 రూపాయలకే లభిస్తుందని, కావున ఇఫ్కో నానో యూరియా వాడి అధిక దిగబడులు పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# వైభవంగా గణనాథుని నిమజ్జనం

# అన్నదానంతో భక్తుల ఆనందం



బొబ్బిలి చెరువులో నిమజ్జనం ఎలికట్టలో అన్నప్రసాద వితరణ షాద్‌నగర్/ఫరూక్‌నగర్, సెప్టెంబర్ 1(ప్రజా గొంతుక) ప్రాంత వ్యాప్తంగా వినాయక నవరాత్రులు ఘనంగా సాగి వైభవంగా ముగిశాయి. ఐదు రోజుల పాటు విశేష పూజలు అందుకున్న విజ్ఞాన్ డిగ్రీ కళాశాల గణనాథుడు సోమవారం నాడు మున్సిపాలిటీ పరిధిలోని బొబ్బిలి చెరువులో నిమజ్జనం అయ్యారు. మరోవైపు, ఫరూక్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు ప్రసాదం వితరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నిమజ్జనం సందడిగావిజ్ఞాన్ కళాశాలలో ఏర్పాటు చేసిన గణనాథుని నిమజ్జన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, డైరెక్టర్ కరుణాకర్, కళాశాల కరస్పాండెంట్ విశ్వనాథ్, ప్రిన్సిపాల్ భవాని శంకర్ పాల్గొన్నారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తుల ఊరేగింపుతో గణనాథుడిని బొబ్బిలి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ వేడుకలో కళాశాల లెక్చరర్స్ రాఘవేందర్, రవీందర్, కృష్ణ, స్థానిక నాయకులు, యువకులు పాల్గొని ఉత్సవాన్ని సందడిగా మార్చారు.లికట్టలో అన్నదానంఎలికట్ట గ్రామంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద గ్రామ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ జి. అభినవ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అభినవ్ మాట్లాడుతూ %-% "అన్ని దానాల్లో అన్నదానం గొప్పది. భక్తులు, గ్రామ ప్రజలు సంతృప్తిగా భోజనం చేయడం మన సమాజ సాంప్రదాయం" అన్నారు.అన్నదాన కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, మాజీ సర్పంచ్ సాయి, భవాని మాత ఆలయ చైర్మన్ రాజు, బి. రాజు, శివ, కృష్ణయ్య, యాదయ్య, శ్యామ్ కుమార్, రామస్వామి, బిక్షపతి, శ్రీకాంత్, వెంకటేష్, అభినవ్ అభిమానులు అఖిల్ తో పాటు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రముఖ కవి, జర్నలిస్టు మోటూరి నారాయణ రావుకు తెలుగు తేజం పురస్కారం

శేరిలింగంపల్లి ప్రతినిది, ఆగస్ట్ 01: (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షుడు, ఎస్ వీ ఫౌండేషన్ చైర్మన్, కవి, రచయిత, సీనియర్ జర్నలిస్టు డాక్టర్ నారాయణరావు ను తెలుగు తేజం అవార్డు వరించింది. శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో వ్యవహారిక భాషా తెలుగు భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని నరసారావు పేటలోని భువన చంద్ర టౌన్ ఆడిటోరియంలో జరిగిన తెలుగు భాషా దినోత్సవ సంబరాలలో భాగంగా ప్రముఖ కవి, తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోటూరి నారాయణరావుకు తెలుగు తేజం పురస్కారాన్ని అందించారు.. తెలుగు భాష, సంస్కృతి, తెలుగు సాహిత్యం, కళల పరిరక్షణ కోసం పనిచేస్తున్న వివిద సాహితీ సంస్థల ప్రతినిధులకు, కవులకు, సాహితీ వేత్తలకు ఈ అవార్డులను అందించారు. శ్రీ శ్రీ కళా వేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, నరసరావుపేట పేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు, పింగళి వెంకయ్య మనుమడు జీవీఎస్ నరసింహులు, శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం ఆధ్వర్యంలో కవి సార్వభౌముడు శ్రీనాధుడు ముని మనుమడు కావూరి శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ ప్రతిష్టాత్మక పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మోటూరి నారాయణరావు మాట్లాడుతూ దశాబ్దకాలంగా ఎస్ వీ ఫౌండేషన్, తెలుగు వెలుగు సాహిత్య వేదిక ద్వారా పలు సాహిత్య, సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న నేపధ్యంలో శ్రీ శ్రీ కళా వేదిక వారు తెలుగు తేజం పురస్కారం అందించటం సంతోషంగా ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చమత్కార కవి కేఎల్ కామేశ్వరరావు, కవులు మండికారి బాలాజీ, భోగెల ఉమాకవి, డబ్బీరు గోవిందరావు, బాలచందర్ సాదే, గుర్రపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## గోపన్ పల్లి తండా లో గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించిన రవికుమార్ యాదవ్, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి ప్రతినిది, ఆగస్ట్ 01: (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి తండాలో తుల్జా భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ కు సోమవారం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి ఇంచార్జి రవి కుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి లు ప్రత్యేక పూజలు చేసి, నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపన్ పల్లి తండా ప్రాంత అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొని విజయవంతంగా ఉత్సవాలను నిర్వహించినందుకు తుల్జా భవాని యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## తప్పుడు వార్తలు రాసిన జర్నలిస్ట్ అక్రిడిటేషన్ కార్డు రద్దు చేసిన జిల్లా కలెక్టర్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం తప్పుడు వార్తలు రాసిన జర్నలిస్ట్ అక్రిడిటేషన్ కార్డు రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓ దినపత్రిక నుండి ముత్తారం మండలానికి అక్రిడిటేషన్ కార్డు పొందిన మల్లేష్ ప్రస్తుతం ఓ దినపత్రికకు పనిచేస్తున్నట్లు తెలిసిందని అన్నారు. ఆగస్టు 26న సదరు జర్నలిస్టు ఓ దినపత్రికలో రాసిన ఖమ్మంపల్లి టూ హైదరాబాద్ , అక్రమ మట్టి రవాణా, కోట్లు సంపాదిస్తున్న స్థానిక నాయకులు అనే వార్త పై రిపోర్టు తెప్పించుకోవడం జరిగిందని అన్నారు. ఓ దినపత్రికలో ప్రచురితమైన వార్త పూర్తి అవాస్తవమని, ఖమ్మం పల్లిలో ప్రభుత్వ భూములలో 650 సిబిఎం మట్టి ఖమ్మం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రత్యేక రిపేర్ల కోసం అనుమతితో తరలించడం జరిగిందని, ఎక్కడ కూడా అక్రమ మట్టి రవాణా జరగలేదని, సంబంధిత జర్నలిస్టు ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు గ్రామస్తుల ఫిర్యాదులు అధిక సంఖ్యలో అందించారని కలెక్టర్ తెలిపారు. అక్రిడిటేషన్ కార్డు నిబంధనల ప్రకారం ఒక సంస్థ నుంచి పొందిన అక్రిడిటేషన్ కార్డు వేరే సంస్థకు మారిన నేపథ్యంలో రద్దు అవుతుందని అన్నారు. తప్పుడు వార్తలు ప్రచురిస్తున్న నేపథ్యంలో సంబంధిత జర్నలిస్టు అక్రిడిటేషన్ కార్డు రద్దు చేసి 48 గంటల వ్యవధి లోగా బస్సు పాస్, అక్రిడిటేషన్ కార్డు డి.పి.ఆర్.ఓ కార్యాలయంలో సరెండర్ చేయాలని ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మహా గర్జన" "సన్నాహక సదస్సు



9న ఛలో హైదరాబాద్ బెజ్జంకి సతీష్ మాదిగ జిల్లా అధికార ప్రతినిధి ప్రజా గొంతుక /మల్యాల సెప్టెంబర్మల్యాల మండలంలోని మానాల గ్రామలలో పర్యటించారు మండల్ కన్వీనర్ ముప్పారపు రామస్వామి. కో కన్వీనర్ గుడిసె రవి ఆధ్వర్యంలో బీడీ కార్మికులు చేనేత కార్మికులు, గీత కార్మికుల ఆసర పెన్షన్ దారుల సమావేశం నిర్వహించి వృద్ధుల, వికలాంగుల, వితంతువుల, చేయూత, పింఛన్ దారుల, మరియు "సన్నాహక సదస్సు"ను విజయవంతం చేయాలని కోరారు. ముఖ్య అతిధులుగా జిల్లా అధికార ప్రతినిధి మండల్ ఇంచార్జ్ బెజ్జంకి సతీష్ హాజరై ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 5న గంగాధర లోని వాస్ గార్డెన్ ఎక్స్ రోడ్ దగ్గర ఆసరా పెన్షన్లు పెంపు కొరకు చొప్పదండి, నియోజకవర్గ స్థాయి వృద్ధుల,వికలాంగుల "మహా గర్జన" "సన్నాహక సదస్సు" కు ముఖ్య అతిథిగా "పద్మ శ్రీ" మంద కృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా వృద్ధులు వితంతుల వికలాంగు లతో సన్నాహక సమావేశం నిర్వహిస్తారని అన్నారు.ఎఆర్పిఎస్ స్థాపించిన నుండి ఎస్సి వర్గీకరణ తో పాటు సామజిక ఉద్యమాలు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో చేయడం జరిగింది, ఈ రోజు ఆరోగ్య శ్రీ,, ఫాస్ట్రక్ కోర్ట్ ఆసర పెన్షన్ కోసం అనేక సామజిక ఉద్యమాలు చేసిన చరిత్ర ఎఆర్పిఎస్ కె అంకితం అని అన్నారుహామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000/-, ఇతర ఆసరా పెన్షన్లు 4000/-, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000/-,లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటై 20, నెలలు గడుస్తున్న వృద్ధులను, వితంతులను, వికలాంగులను, సీఎం రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదని అలాగే ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. ఎన్నికల హామి ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలలో. ఈ కార్యక్రమలో, మానాల గ్రామలో పాల్గొన్నవారు కుడిదల రాజయ్య, మాజీ ఎంపీటీసీ, కె అరుణ్, దాని వెంకటేష్, కె లక్ష్మి, ఎన్ భాగ్యవ్వ, డి రాజన్న తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే గాంధీని కలిసిన భవానిపురం వికర్ సెక్షన్ కాలనీ వాసులు



శేరిలింగంపల్లి ప్రతినిది, ఆగస్ట్ 01: (ప్రజాగొంతుక) : చందానగర్ డివిజన్ పరిధిలోని భవానిపురం వికర్ సెక్షన్ కాలనీ వాసులు పలు సమస్యలు చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భవానిపురం వికర్ సెక్షన్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో మౌలిక వసతులు కలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా భవానిపురం వికర్ సెక్షన్ లో అంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల ను పూర్తి చేయాలని ఎమ్మెల్యే ను వినతిలో కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే భవానిపురం వికర్ సెక్షన్ కాలనీ లో త్వరలోనే పర్యటిస్తానని, త్వరలోనే రోడ్డు పనులను ప్రారంభిస్తామని, కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, త్వరితగతిన పరిష్కరిస్తామని. త్వరలనే అవసరమున్న చోట రోడ్లను, యుజిడి పైప్ లైన్ లు ఏర్పాటు చేస్తామన్నారు. కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని ఆయన తెలిపారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి మరియు కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా....కుంకుమార్చన





ప్రజా గొంతుక(పాపన్నపేట, సెప్టెంబర్ 1)పాపన్నపేట లోని పాతూరు కాలనీలో హనుమాన్ ఆలయం వద్ద సోమవారం గణపతి మండపంలో అర్చకులు నవీన్ శర్మ ఆధ్వర్యంలో వినాయక పూజ కార్యక్రమంలో దేశబోయిన దామోదర్ దంపతులు పాల్గొన్నారు. అనంతరం పుణ్యవచనం నిర్వహించారు. మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని కుంకుమార్చన,గౌరీ పూజ లో పాల్గొన్నారు. కామారెడ్డి, మెదక్ జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాల వల్ల నష్టపోయిన బాధితులు గణపతి,అమ్మవారి దయ వల్ల త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నీరాజనం కార్యక్రమంలో ముఖ్యంగా గణపతి కంకణ స్వాములు,సహారా యూత్ సభ్యులు,పాతూరు కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## ఇంచార్జి డి.ఎం.హెచ్.ఓ గా డాక్టర్ వాణి శ్రీ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గా డాక్టర్ కే.విజయభాస్కర్





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లా ఇంచార్జి వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ వి. వాణిశ్రీ బాధ్యతలు స్వీకరించారు. అదే సమయంలో హన్మకొండ నుంచి పదోన్నతి పై వచ్చిన డాక్టర్ కె విజయభాస్కర్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిగా బాధ్యతలు తీసుకున్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా అధికారులు సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను మర్యాద పూర్వకంగా కలిశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం02 సెప్టెంబర్2025

# ఘనంగా వినాయక నిమర్జనం మహోత్సవ కార్యక్రమం.





శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 01: మెదక్ జిల్లా. శివంపేట మండలం, పెద్ద గొట్టుముక్కల గ్రామంలో మణికంఠ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నిమర్జనం కార్యక్రమాన్ని జనగాం జిల్లా, పాలకుర్తి మండలం, లక్ష్మీనారాయణ పురం గ్రామ ఒగ్గు కురుమ, కృష్ణ మధు ఒగ్గు డొల్ల బృందం ఆధ్వర్యంలో డోలు సన్నాయి, ఒగ్గు కళాకారుల నృత్యాలతో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి కుమార్ యాదవ్, జిట్టా సాయి కుమార్ యాదవ్,విక్రమ్,గంగన్న గారి శ్రీకాంత్, శ్రీకాంత్ గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద సంఖ్యలో వినాయక నిమర్జనం ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

# భారీ వర్షాలు , వరద సహాయం పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం రేవంత్ రెడ్డి

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం**





వరద సహాయక చర్యలను అధికారులు కట్టుదిట్టంగా అందించాలి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం భారీ వర్షాలు , వరద సహాయం పై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, సీతక్క కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు వివేక్ వెంకట్ స్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు,డీ.సీ.పీ కరుణాకర్ తో కలిసి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గోదావరి, కృష్ణా బేసిన్ పరిధిలో భారీ వరదల కారణంగా దెబ్బతిన్న కాల్వలు, చెరువులు, కుంటల వివరాలు సేకరించాలని, వీటి మరమ్మత్తు , పునరుద్ధరణకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వరదల వల్ల మరమ్మతులకు గురైన పంచాయతీ రోడ్లు, రోడ్లు భవనాల శాఖ రోడ్లు డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధుల క్రింద పునరుద్ధరణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. విపత్తుల కారణంగా జరిగిన మానవ ప్రాణ నష్టం, పశువుల ప్రాణ నష్టం కు అందించే పరిహారం సైతం డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులు వినియోగించాలని సీఎం అధికారులకు తెలిపారు. వరదల సహాయం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్న నేపథ్యంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులు రాష్ట్రం వద్ద అందుబాటులో ఉన్నాయని చెబుతున్నారని, గత వరదల సమయంలో వినియోగించిన నిధులను పూర్తి స్థాయిలో డిజాస్టర్ మేనేజ్మెంట్ క్రింద జమ చేసి కేంద్రం నుంచి మరింత సహాయం రాష్ట్రానికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, సెప్టెంబర్ నెలాఖరు వరకు డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులు యూసీ లను సమర్పించాలని సీఎం ఆదేశించారు. గతంలో వరదల సమయంలో పాడైన రోడ్ల మరమ్మత్తు పనుల కు ఖర్చు చేసిన నిధులు డిజాస్టర్ మేనేజ్మెంట్ కింద నమోదు చేస్తూ వివరాలు అందించాలని సీఎం జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఆగస్టు నెలలో కురిసిన వర్షాల కారణంగా రాష్ట్రంలో దాదాపు రెండు లక్షల ఎకరాల పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా లభించిందని, వీటికి పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఆగస్టు నెలలో కురిసిన వరదల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో 720 కోట్ల విలువ గల 1009 కిలో మీటర్ల ఆర్%఑%బీ రోడ్లు, 11 కోట్ల విలువగల జాతీయ రహదారులు, 374 కోట్ల విలువగల పంచాయతీరాజ్ రోడ్లు, 32 కోట్ల 73 లక్షల విలువ గల విద్యుత్ శాఖ పరికరాలు దెబ్బతిన్నాయని అన్నారు. సెప్టెంబర్ 2 నుంచి 6 వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల మేరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వరద సహాయక చర్యలు పకడ్బందీగా చేపట్టాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. వరద సహాయక చర్యలకు కలెక్టర్లకు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని, డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అక్కడ వారికి అవసరమైన వైద్యం ఆహారం ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు. వరదల నేపథ్యంలో విద్యుత్ పునరుద్ధరణ యుద్ధ ప్రాతిపదికన జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్, ఇతర పరికరాలు ఫీల్డ్ లో సిద్ధం పెట్టుకోవాలని, విద్యుత్ సిబ్బంది సెలవులు రద్దు చేయాలని, మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ లు సన్నద్ధం చేయాలని, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. వరదల గురించి ప్రజలకు సామాజిక మాధ్యమాల్లో, ఎఫ్.ఎం రేడియో , వివిధ మాధ్యమాల ద్వారా ముందస్తు సమాచారం అందించాలని అన్నారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, నీటి వనరుల సమాచారం తెలుసుకొని, వాటికి సమీపంలో ఉన్న రోడ్లు వంతెనల పై రాకపోకలను నిలిపివేయాలని, దీని కోసం స్థానిక పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని , ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును కలెక్టర్లు పర్యవేక్షించాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ, ఆగస్టు 26 నుంచి 28 తేదీలలో భారీ వర్షాలు మన రాష్ట్రంలో కురిసాయని ముఖ్యంగా మెదక్, కామారెడ్డి, సిరిసిల్ల, నిర్మల్ జిల్లాలో అత్యంత భారీ వర్షాలు కురువడంతో ప్రాథమిక అంచనా ప్రకారం 4124 కోట్ల రూపాయల ఆస్తి నష్టం సంభవించిందని అన్నారు. జాతీయ రహదారి 44 కు చాలా చోట్ల పెద్ద డ్యామేజీ జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు ,సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ పేమెంట్స్ బ్యాంక్ ఎనిమిదవ సంవత్సర సంబరాలు



కామారెడ్డి ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి. కరుణాకర్ సెప్టెంబర్ 01 కామారెడ్డి జిల్లా కేంద్రంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలో 8వ సంవత్సర సంబరాలను ఈరోజు కామారెడ్డి పోస్ట్ ఆఫీస్ లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్టర్ సుజిత్ కామారెడ్డి బ్రాంచ్ మేనేజర్ కవిత మేనేజర్ అభిమన్యు పోస్టమాస్టర్ గణేష్ ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని తపాల ఆఫీసులలో అనేక పథకాలు ప్రజల వద్దకు తీసుకెళ్లడం జరుగుతుంది గ్రామాలలో లేనటువంటి బ్యాంకులు చేసేటువంటి పనులు కూడా మన తపాల ఆఫీసు సేవలు చాలా ఘనంగా సర్వీసులు ఇస్తున్నాం ఈ సేవలను గ్రామ ప్రజలు జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇంకా మన ముందు ఎన్నో పథకాలు నిర్వహించాలని కామారెడ్డి ఇన్స్పెక్టర్ సుజిత్ మేనేజర్ కవిత పాల్గొన్నారు



# ప్రజావాణి పిర్యాధులను తక్షణమే పరిష్కరించాలి. జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశాలు

ప్రజగొంతుక. న్యూస్ ప్రతినిధి. కరుణాకర్ ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 46 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులనుండి వివిధ సమస్యలపై జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆర్డీఓ వీణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# దమ్మాయిగూడ లో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలో పాల్గొన్న.. గాలి. సంపత్ యాదవ్

మేడ్చల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దమ్మాయిగూడ మున్సిపాలిటీలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వివిధ కాలనీలు శివానందపురి కాలనీ, శశాంక్ ఎంక్లేవ్, నందన ఎంక్లేవ్,ఆదిత్య నగర్, బాలాజినగర్ కాలనీ, మధురానగర్, మారుతీ ఎంక్లేవ్, ప్రగతి నగర్ ఫేస్ 1,లలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపాలిటీ మేడ్చల్ జిల్లా బిజెపి నాయకులు గాలి సంపత్ యాదవ్, డొంకెన రవీందర్ గౌడ్, దమ్మాయిగూడ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు తోట నరేష్ పటేల్ బిజెపి నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల వాసులు, తదితరులు ఈ యొక్క కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది.

# శేరిలింగంపల్లి డివిజన్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో కార్పొరేటర్ నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి ప్రతినిది, ఆగస్ట్ 01:(ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి డివిజన్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేష్ మండపాలను సందర్శించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా వెజిటేబుల్ మార్కెట్ లోని గణేష్ మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మార్కెట్ డెవలప్మెంట్ పనులు త్వరలో ప్రారంభమవుతాయని హామీ ఇచ్చారు. ఇటీవలే గౌరవ జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి మార్కెట్ పర్యటనలో భాగంగా సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో చర్చించి పనులను ప్రారంభించే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, కే.రాంచందర్, లక్ష్మినారాయణ గౌడ్, కర్ణాకర్ గౌడ్, లక్ష్మా రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోవింద్ చారీ, గోపి యాదవ్, మార్కెట్ సభ్యులు శ్రీనివాస్, ఖాజా పాషా, పాండు, మొయిస్, వెంకటేష్, హరి స్థానిక వాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,..అదనపు కలెక్టర్ డి.వేణు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం లాగలమర్రి గ్రామానికి చెందిన గొర్రె సునీల్ నంది మేడారంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల విద్యాలయంలో ఆరవ తరగతిలో సీటు ఖాళీగా ఉన్నందున ఆ సీటు తన కూతురు గొర్రె సమన్వితకు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎస్సి శాఖ అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గోదావరిఖని నగరం శాద్ నగర్ కు చెందిన ఎం. శేషగిరి రావు తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.గోదావరిఖని జవహర్ నగర్ కు చెందిన షహీదా బేగం తనకు ఎక్కడైనా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సోసైటీ కు రాస్తూ అవకాశం అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు.అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామానికి చెందిన సుంకరి రవీందర్ తన కరెంట్ బిల్లులో ఎస్.రవీందర్ కు ఏ.రవీందర్ అని వస్తుందని తన పేరును మార్పు చేయాలను కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎస్.ఈ ఎలక్ట్రిసిటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# భక్తి, సేవ, సౌహార్దం పెంపొందించడమే మా లక్ష్యం.. డబ్బేట మల్లేశం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో గోపికృష్ణ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మహా అన్నదాన కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. గ్రామ గణపతి మండపంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించగా అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.సంఘం అధ్యక్షుడు డబ్బేట మల్లేశం మాట్లాడుతూ, గణపతి నవరాత్రులు గ్రామ ప్రజల ఐక్యతకు ప్రతీక. ఇలాంటి సమయాల్లో అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భక్తి, సేవ, సౌహార్దం పెంపొందుతుంది. గ్రామంలో సామాజిక స్ఫూర్తిని పెంచడం గోపికృష్ణ పద్మశాలి సంఘం ప్రధాన ధ్యేయం అని పేర్కొన్నారు. మహా అన్నదానంలో గ్రామస్తులు, పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు. గణపతి భక్తిగీతాలు, బజనలు వినిపించి భక్తి వాతావరణం నెలకొల్పారు. మహిళలు, యువకులు సమిష్టిగా ఏర్పాట్లలో పాలుపంచుకోవడంతో మహోత్సవం మరింత ఆకర్షణీయంగా సాగింది.పోత్కపల్లి గ్రామంలో జరిగిన ఈ మహోత్సవం ఆధ్యాత్మిక స్ఫూర్తిని నింపడమే కాకుండా, గ్రామ ప్రజల మధ్య పరస్పర బంధాలను మరింత బలపరిచిన సంఘటనగా నిలిచింది.



# బీబీపేట బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలి. జిల్లా కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్.

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి. కరుణాకర్.జిల్లా ఆశీష్ సాంగ్వాన్ ఆర్ %఑% బి ఇఇ మోహన్ తో కలిసి సోమవారం బీబీపేట మండలంలో పర్యటించి అధిక వర్షాలతో దెబ్బతిన్న బీబీపేట్ బ్రిడ్జికి చేపట్టిన పునరుద్ధరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బీబీపేట్ నుండి సిద్దిపేట జిల్లాలోని దుబ్బాకను అనుసంధానించే ముఖ్యమైన వంతెన ఇదని వంతెన పునరుద్దరణ కోసం నిధుల కొరత లేదని అధికారులు వంతెన పునరుద్దరణ పనులపై మొత్తం దృష్టిపెట్టి యుద్ధప్రాతిపదికన వంతెన పునరుద్దరణ పనులు నిర్వహించి బీబీపేట్ వంతెనను ప్రజల రవాణా కొరకు ఉపయోగంలోకి తీసుకు రావాలని ఆర్ %఑% బి ఇఇ మోహన్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీని నియమించాలి



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: భవన నిర్మాణ సంఘం కార్మికులకు వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీని నియమించి కార్మికుల సంక్షేమం కోసమే ఆ నిధులు ఖర్చు చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి జి పద్మ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచిలి వంశీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ బిల్డింగ్ %ంc% అదర్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ ఫెడరేషన్ ( సి డబ్ల్యు ఎఫ్ ఐ సిఐటియు) సమావేశం ములకపాడు సెంటర్లో నారాయణ మేస్త్రి అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా కోశాధికారి జి పద్మ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం భవన నిర్మాణ రంగం కార్మికుల కోసం ఏర్పాటు చేసిన వెల్ఫేర్ బోర్డు నిధులు వారికే అందించాలని భవన నిర్మాణ రంగంలో 100% విదేశీ పెట్టుబడులను ఆహ్వానించి విచ్చలవిడిగా యంత్రాల వాడకాన్ని అనుమతించారని మరోపక్క నిర్మాణాల్లో వాడే ముడి సరుకులు ధరలు పెరిగి సామాన్యుల ఇళ్ల నిర్మాణాలు తగ్గిపోయాయని ఫలితంగా కార్మికులకు చేతినిండా పని దొరక్క అడ్డాల వద్ద పనుల కోసం ఎదురుచూస్తున్న స్థితి ఉందని అన్నారు రాష్ట్ర వెల్ఫేర్ బోర్డులో 26 లక్షల 50 వేల మంది కార్మికుల పేర్లు నమోదు అయ్యాయని 15 లక్షల మంది కార్మికుల లైవ్లో ఉన్నారని ఆరువేల కోట్ల శేష వసులైతే కార్మికులకు ఇచ్చింది కేవలం 15 వేల కోట్లు మాత్రమే నని 2554కోట్లు ఇతర పథకాలకు అక్రమంగా మళ్ళించారని అన్నారు. బోర్డులో నిధులు పుష్కలంగా ఉన్న కేంద్ర చట్టం ప్రకారం పెన్షన్ స్కాలర్షిప్ అడ్డాల సదుపాయాలు సొంత ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం లాంటి పథకాలు అమలు చేయాలని ఉన్న అందించడం లేదని అన్నారు. బోర్డు నిధులు దుబారా కాకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని ప్రమాదం మరణానికి 10 లక్షలు సహజ మరణానికి ఐదు లక్షల దాన సంస్కారాలకు 50,000 ఇవ్వాలని కనీస పెన్షన్ ప్రతినెల తొమ్మిది వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని కేంద్రం చట్టంలోని స్కాలర్షిప్పు, ఇందిరమ్మ అడ్డాలు ఏర్పాటు చేయాలని 2009లో నమోదు చేసుకున్న కార్మికుల కార్డులు వెంటనే రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సుధాకర్ రమేష్ సురేష్ అంజి తదితరులు పాల్గొన్నారు




# లయన్స్ క్లబ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో...

–మహాకవి దాశరథి కృష్ణమాచార్య శతజయంతి మహోత్సవం, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1( ప్రజా గొంతుక ):హైదరాబాద్ లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో లైన్ క్లబ్ ఆధ్వర్యంలో మహాకవి దాశరథి కృష్ణమాచార్య శతజయంతి సందర్భంగా మండడి కృష్ణారెడ్డి అధ్యక్షతన శతాధిక కవులను సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ గవర్నర్ 320 – ఎ డా, జి మహేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంస్థ ఆరోగ్య, విద్యా, సేవ కార్యక్రమాలతో పాటు మొదటి సారిగా మహాకవి దాశరథి కృష్ణమాచార్య శతజయంతి పురస్కరిం చుకొని కవులు రచయితలు సమాజానికి దిక్సూచిగా ఉంటూ సమాజ నిర్మాణానికి నాంది పలికే వారే కవులు రచయితలు అని వారి రచనల , కవిత్వం ద్వారా సంస్థకు ఎంతో తోడ్పాటును ఇస్తాయని భావిస్తున్నాం మా సంస్థ ఆధ్వర్యంలో ఇంకా సాహిత్య కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిర్వహిస్తామని తెలియజేస్తూ కవులను సన్మానించడం జరుగుతుంది అని సన్మానానికి జోగులాంబ గద్వాల జిల్లా మల్లకల్ గ్రామ నివాసి అధ్యాపకులు, కవి సుంకరి బసవరాజప్ప ను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమాలలో హైదరాబాద్ లయన్ క్లబ్ అధ్యక్షుడు డా సూర్య నారాయణ గారు, సెక్రటరీ మహేష్ విశిష్టత అతిథి డా శశికాంత్ గారు, గౌరవ అతిథులు జాలరి రఘు, ప్రత్యేక అతిథులు బందారి సుజాత, యాదయ్య గౌడ్, నాగరాజు, సర్వేజనా సుఖినోభ వంతు ఉపాధ్యక్షుడు సూర్య తేజ గారు కవులు ఎం ఎం విజయ్ కుమార్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో మరోసారి భారీ వర్షాలు కురిసే అవకాశం. జిల్లా కలెక్టర్

ప్రజా గొంతుక. న్యూస్ కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ జిల్లా లో భారీ వర్షాలు ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసిలో జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షం అనంతరం జిల్లాలో వివిధ శాఖలవారీగా చేపట్టిన పునరుద్ధరణ పనులను వేగవంతం చేసి సాధారణ ప్రజాజీవనానికి ఇబ్బందులను తొలగించాలని అన్నారు. జిల్లాలో శానిటేషన్ కార్యక్రమాలను పగ్దు%శ్%దీగా నిర్వహించాలని, గురుకుల విద్యాలయాలతోపాటు అవసరమైన ప్రాంతాలలో వైద్య క్యాంప్ లను ఏర్పాటు చేసి ఫీవర్ సర్వే చెయ్యాలని అన్నారు. వివిధ శాఖల వారీగా జరుగుతున్న పునరుద్ధరణ పనుల వివరాలను ప్రతిరోజూ అందించాలని అన్నారు. ముఖ్యంగా రేపటి నుండి జిల్లాలో మరో సారి అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి జిల్లాలో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అధికారులకు ఎలాంటి సెలవులను లేవని అధికారులు అందరు హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, కామారెడ్డి ఆర్డీఓ వీణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఈనెల 7న పర్ణశాల ఆలయం మూసివేత

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయం ఈనెల 7వతేదీన తాత్కాలికంగా మూసి వేయబడుతుందని ఆలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 7వ తారీఖున పాక్షిక చంద్రగ్రహణం కారణంగా భద్రాచలం ఆలయంతో పాటుగా పర్ణశాల నందు కూడా 7వ తారీఖు మధ్యాహ్నం1 గం. లకు ఆలయ తలుపులు మూయబడును.. మరల తిరిగి మరుసటి రోజు అనగా 8వ తారీకు నాడు తెల్లవారుజామున 4 గంటలకు తలుపులు తెరిచి ఆలయ సంప్రోక్షణ, శుద్ధి, సేవా కాలం నిత్య ఆరాధన, నైవేద్యం తదితర కార్యక్రమాలు పూర్తి చేసి యథావిధిగా ఉదయం 7:30 గంటల నుండి స్వామివారి దర్శనం భక్తులకు కల్పించబడునని ఆలయ అధికారులు తెలిపారు.

# మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన చిప్ప వెంకటేశ్వర్లు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్): మార్కండేయ స్వామి గుడి దగ్గర అయ్య గెంట్యాల నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుణ్ణి దర్శించుకుని పూజలు చేసిన అనంతరం వారాల రవి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా డివిజన్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆ భగవంతుడిని ప్రార్థించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గెంట్యాల నాగరాజు,దువ్వల రాజేందర్,జగన్,గోరంట్ల రాజయ్య,కూచన పోతరాజు,మండల శంకర్,బస్వరాజు మల్లేశం,మానగాని సంతోష్,కుసుమ వరుణ్ లతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.చిప్ప వెంకటేశ్వర్లను సన్మానించిన భక్త మండలి బృందం.







# జిల్లా కేంద్రంలో నూతన రమేష్ ఫోటో స్టూడియో ను ప్రారంభించిన

ప్రొఫెషనల్ ఫోటో వీడియో కాపర్ అసోసియేషన్ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు ఎన్ఎస్ శేఖర్, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 (ప్రజా గొంతుక ): షాప్ యజమాని ఫోటోగ్రాఫర్ రమేష్ మరియు ప్రొఫెషనల్ ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ జోగులాంబ గద్వాల్ జిల్లా అధ్యక్షులు ఎన్ఎస్ శేఖర్ జిల్లా కోశాధికారి వేణు జిల్లా ఉపా ధ్యక్షుడు కొంకతి వెంకటేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేష్ మరియు ఫోటోగ్రాఫర్లు బాలు రంగస్వామిలు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.. టెక్నాలజీకి అనుగుణంగా నడుచుకుంటూ మన ఫోటోగ్రఫీ వృత్తిలో శ్రద్ధతో ఎంతో ఓపికతో కష్టపడుతూ ఫోటోగ్రఫీ వృత్తిలో ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా రమేష్ కు శుభాకాంక్షలు



# అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

30వ వార్డు మాజీ కౌన్సిలర్ పల్స మహాలక్ష్మి మల్బూర్ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అన్నం పరబ్రహ్మ స్వరూపమని 30వ వార్డు మాజీ కౌన్సిలర్ పల్స మహాలక్ష్మి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పల్స మల్బూరు గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 30 వ వార్డులోని సూర్యాపేట పబ్లిక్ స్కూల్ సమీపంలో గజదంత యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో కులాలకు మతాలకు అతీతంగా జరుపుకోవడం అభినందనీయమన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గజదంత యూత్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు పిశిక రాహుల్, అన్నదానం ప్రసాద వితరణ దాతలు కీర్తి మహేష్, కీర్తి అరుణ రాజు,పిశిక సత్యనారాయణ మంజుల, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

-వి సి కే పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కన్నాల రవికుమార్ ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):పరకాల నియోజకవర్గం శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి జన్మదినం సందర్భంగా హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.






# సీఎం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న. జిల్లా కలెక్టర్. అధికారులు.

ప్రజాగొంతుక న్యూస్. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ భారీ వర్షాలు, వరద సహాయం పైన సెక్రటేరియట్ లో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ . హాజరైన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డి,సీతక్క,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,జూపల్లి కృష్ణా రావు,వివేక్ వెంకటస్వామి,అడ్లూరి లక్ష్మణ్,సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు. వివిధ విభాగాల ఉన్నతాధికారులు.వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీ లు. పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

మంగళవారం02 సెప్టెంబర్2025



## సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్:

కామారెడ్డి. /ఎల్లారెడ్డి ప్రజాగొంతుక న్యూస్. ప్రతినిధి. కరుణాకర్ఈరోజు తెలంగాణ సెక్రటేరియట్ నందు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించబడిన సమీక్ష సమావేశంలో, ఎల్లారెడ్డి నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ గారు పాల్గొన్నారు. ఇటీవల కామారెడ్డి జిల్లా – ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కురిసిన భారీ వర్షాలు మరియు వరదల కారణంగా ఏర్పడిన పంట నష్టం మరియు ఆస్తి నష్టం అంశంపై ఈ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమీక్షలో కేబినెట్ మంత్రులు ప్రత్యక్షంగా హాజరుకాగా, రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని మంత్రిత్వ శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలు(ప్రధాన కార్యదర్శులు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా, ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ గారు తమ నియోజకవర్గంలో వచ్చిన నష్టాలను సీఎం గారి దృష్టికి తీసుకువచ్చారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, పంట నష్టాలు, రోడ్లు, చేరువులు, ఇల్లు, ప్రాజెక్టులు మరియు ప్రభుత్వ ఆస్తులకు జరిగిన నష్టాలను స్పష్టంగా వివరించారు. తక్షణ పరిహార చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అవసరమైన మద్దతు అందించాలని ఎమ్మెల్యే గారు విజ్ఞప్తి చేశారు.




## కామారెడ్డి ఎమ్మెల్యే క్షపణ చెప్పలి సీపీఎం.
## జిల్లా కార్యదర్శిచంద్రశేఖర్ డిమాండ్

ప్రజాగొంతుక న్యూస్ కామారెడ్డి.ప్రతినిధి కరుణాకర్వరదలు వచ్చి కొట్టుకుపోతున్న ప్రజలను ఓవర్ కాన్ఫిడెన్స్ తోనే కామారెడ్డి జి ఆర్ కాలనీ హౌసింగ్ బోర్డ్ కాలనీ కౌండిన్య కాలనీ మునిగిందని బూతు మాటలు మాట్లాడిన కామారెడ్డి ఎమ్మెల్యే రమణారెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్లిలి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి ఎమ్మెల్యే తీరు ఒడ్డు దాటే దాకా ఓడ మల్లన్న ఒడ్డు దాటిన తర్వాత బోడి మల్లన్న అన్నట్టు ఉందన్నారు నిన్ను నమ్మి ఓట్లు వేసిన ప్రజలను ప్రజల తమ అవసరాలు బాధలు గాధలు తీరనప్పుడు ప్రజా ప్రతినిధులను ప్రభుత్వాలను నిలదీసే హక్కు విమర్శించే హక్కు నిరసన వ్యక్తం చేసే హక్కు ఉంటుందని విమర్శించగానే నాకు ఓటు వేయ కున్న సరే అని మాట్లాడడం సిగ్గుచేటన్నారు గ్రామాలలో కులాల పేరుతో ప్రజలను విడగొట్టి తన సొంత డబ్బులతో నిధులు ఇస్తున్నాను చెప్పి డబ్బులు పంచుతూ పంచిన డబ్బులకు చేయించిన పనులకు ఎస్టిమేషన్లు వేయించి కేంద్ర ప్రభుత్వం నిధుల కోసం ఢిల్లీ చుట్టూ మీ నాయకుల చుట్టూ తిరగడం లేదా అని ప్రశ్నించారు కామారెడ్డి ప్రజలు చైతన్యవంతమైన ప్రజలని ఇక్కడ ప్రజలను ఎంత మోసగించాలనో ప్రయత్నం చేసిన తిరగబడతారని మరో మారు హెచ్చరించారు రమణారెడ్డికి ప్రజల మీద ఈ నియోజకవర్గ ఓటర్ల మీద ఏ మాత్రం ప్రేమ ఉన్న కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ రాష్ట్రానికి వచ్చే నిధుల పట్ల గాని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కామారెడ్డి లో ధర్నా నిర్వహించాలని సూచిస్తున్నాం నాకు ఓట్లే సిరు నేను గెలిచినా నేను ఎమ్మెల్యేను నన్ను ఏం చేస్తారని అనుకుంటున్నావేమో మేము సవాల్ విసురుతున్నాం హౌసింగ్ బోర్డ్ కౌండిన్య కాలని జి ఆర్ కాలనీ లో బహిరంగ చర్చకు సిద్ధ మా నీ ప్రశ్నించారు

## ఘనంగా వినాయక నిమర్జనం
## మహొత్సవ కార్యక్రమం.





శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 01: మెదక్ జిల్లా. శివంపేట మండలం, పెద్ద గొట్టుముక్కల గ్రామంలో మణికంఠ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నిమర్జనం కార్యక్రమాన్ని జనగాం జిల్లా, పాలకుర్తి మండలం, లక్ష్మీనారాయణ పురం గ్రామ ఒగ్గు కురుమ, కృష్ణ మధు ఒగ్గు డొల్ల బృందం ఆధ్వర్యంలో డోలు సన్నాయి, ఒగ్గు కళాకారుల నృత్యాలతో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి కుమార్ యాదవ్, జిట్టా సాయి కుమార్ యాదవ్,విక్రమ్,గంగన్న గారి శ్రీకాంత్, శ్రీకాంత్ గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద సంఖ్యలో వినాయక నిమర్జనం ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. లడ్డు వేలంపాటలు దక్కించుకున్న పెద్ద గొట్టిముక్కుల గ్రామ వాస్తవ్యులు వాకిటి తిరుపతిరెడ్డి 30,000 వేల రూపాయలకు దక్కించుకోవడం జరిగింది. వారి కుటుంబానికి వారికి యూత్ అసోసియేషన్ తరపున శాలువాతో సత్కరించి లడ్డుని ఇవ్వడం జరిగింది.



## డి ఎం అండ్ హెచ్ ఓ రిటర్మెంట్
### వేడుకలలో పాల్గొన్న రామ రాజేష్ ఖన్నా

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిది(గ్యాదే నవీన్): మంచిర్యాల జిల్లా లో ఐ లైఫ్ కన్వెన్షన్ హాల్లో మంచిర్యాల జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్. హరీష్ రాజ్ ఉద్యోగ పదవి విరమణ రిటైర్మెంట్ ఫంక్షన్ కీ హాజరైన జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్.హరీష్ రాజ్ వారి సేవలు చాల విలువైనవి అని కొనియాడారు. డాక్టర్.హరీశ్ రాజ్ –పద్మ దంపతులకు ఘనంగా శాలువాతో సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేసి,విశ్రాంత జీవితం సంతోషంగా గడవాలని ఆశించారు. ఇట్టి ఈ సన్మాన కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మరియు ఎన్ హెచ్ ఎం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎల్. సురేష్ నాయక్, మంచిర్యాల జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం డి పి ఎం యు సెక్షన్ ఉద్యోగులు మరియు తదితరులు పాల్గొన్నారు...



## పచ్చదనం శాశ్వత సంపద భవిష్యత్ తరాల కోసం
## కాపాడాలి...సీఈఓ కె.నరేందర్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లా పరిధిలో పచ్చదనం పెంపొందింపునకు జిల్లా ప్రజాపరిషత్ తరఫున కృషి కొనసాగుతోంది. ఈ క్రమంలో ఓదెల మండలంలో పలు ప్రధాన రహదారుల వెంట పెద్ద ఎత్తున అవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి కె. నరేందర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,,ప్రతి ప్రధాన రహదారికి ఇరువైపులా ఒక మీటరు దూరం చొప్పున పెద్ద మొక్కలను నాటాలని, నాటిన మొక్కలకు బలంగా నిలువ ఉండేలా ఉత కర్రలను సపోర్టుగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే, మొక్కలు రక్షణ పొందే విధంగా చుట్టూ సాసర్ లా మట్టి గుంటను ఏర్పాటు చేసి, ముల్లకంచెతో రక్షణ కల్పించాలని సూచించారు. తదుపరి ఆయన కొలనూరు నుండి కొత్తపల్లి వరకు నిర్మితమైన నూతన రహదారిపై నాటిన అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అలాగే కనగర్తి నుండి మడక రహదారి వరకు నాటిన మొక్కలను కూడా సమీక్షిస్తూ, అవి సక్రమంగా పెరుగుతున్నాయా, సంరక్షణ కోసం చర్యలు తీసుకుంటున్నారా అనే అంశాలను విపులంగా విచారించారు. ఆయన స్పష్టం చేస్తూ నాటిన మొక్కలు వృథా కాకుండా, అవి పెద్ద చెట్లుగా ఎదగడానికి ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా కాపాడుకోవాలి. పర్యావరణ పరిరక్షణతోపాటు గ్రామాల అందాన్ని పెంపొందించడమే కాకుండా, రాబోయే తరాలకు ఆక్సిజన్ సంపదను అందించడంలో ఈ కార్యక్రమాలు ఎంతో కీలకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జి. తిరుపతి, ఎంపిడిఓ, యం.డి. షబ్బీర్ పాష, ఎంపిఓ, బి. శ్వేత, ఇసి, ఎన్. జనార్దన్, టిఏ జ్యోతి, పంచాయతీ కార్యదర్శి కె. శ్రీనివాస్, కుమారస్వామి, ఇతర పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.




## పోచమ్మ బస్తిలో అన్నదాన కార్యక్రమం

గాజులరామారం సెప్టెంబర్ 01 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం డివిజన్ పోచమ్మ బస్తిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఏకదంత యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు మహిళలు పాల్గొని గణనాథుడిని దర్శించుకుని అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజులరామారం డివిజన్ స్థానిక నాయకులు, జర్నలిస్ట్ లు హాజరయి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సమాజంలో సేవాభావం మరింత పెరగాలని, గణనాథుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాదం ఘనంగా నిర్వహించారని, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. నిర్వాహకులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారని, అన్నదానం మానవసేవలో అత్యున్నతమైనదని భావించే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, గణనాథుడి ఆశీస్సులతో సమాజంలో ఐక్యత, సహకారం పెంపొందేలా ఈ కార్యక్రమం నిలిచిందని స్థానికులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏకదంత యూత్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసారు.



## ఛాయిస్ షాపింగ్ మాల్ ప్రారంభం..

కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల కోరుట్ల పట్టణ డైమండ్ చౌరస్తా దగ్గర ఛాయిస్ షాపింగ్ మాల్ ని సోమవారం ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా ఛాయిస్ షాపింగ్ మాల్ నిర్వాహకులు జువ్వాడి బ్రదర్స్ ని శాలువాలతో సన్మానించారు అనంతరం జువ్వాడి నర్సింగరావు ఛాయిస్ షాపింగ్ మాల్ నిర్వాహకులకు స్వీట్ లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు ఛాయిస్ షాపింగ్ మాల్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు



## జై భారత్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో వినాయక నవరోత్సవాల సందర్భంగా జై భారత్ యూత్ ఆధ్వర్యం లో ప్రతిష్టింపబడిన వినాయకుని వద్ద సోమవారం రోజు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజాదండోర న్యూస్ లోగో ప్రారంభించిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ




ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల సమాభివృద్దే లక్ష్యంగా ప్రయోజనకరమైన అసమానతలు లేని సమాజం వైపు ప్రజాస్వామ్య బద్దంగా ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా నిలబడే సామాన్య ప్రజల గుండె చప్పుడుగా డాక్టర్ పేట భాస్కర్ సారథ్యంలో రానున్న ప్రజాదండోర న్యూస్ తెలుగు దిన పత్రిక లోగో ను సామాజిక ఉద్యమాలకు అగ్రజుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చేతుల మీదుగా ఆవిష్కరించారు. సోమవారం కోరుట్ల జి ఎస్ గార్డెన్ లో జరిగిన కార్యక్రమంలో మందకృష్ణ మాదిగ ప్రజాదండోర ప్రతినిధులు పేట భాస్కర్, టైగర్ అలీ నవాబ్ లతో కలిసి లోగో ఆవిష్కరించిన అనంతరం కృష్ణ మాదిగ మాట్లాడుతూ విద్యా వైద్యం ఉద్యోగం వ్యవసాయం కళల రంగాల్లో అనగారిన ప్రజలకు అండగా ప్రజల పక్షాన నిలబడి ఈ పత్రిక కొనసాగాలని ప్రజాదండోర టీమ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ప్రశ్నించే తత్వాన్ని అలవార్చుకొని అంబేద్కర్ బాటలో నడవాలి



దళితుల ఆభ్యనతికి రౌతు రమేష్ కృషి. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య. ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట సెప్టెంబర్ 1 :రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందించిన ప్రశ్నించే తత్వాన్ని అలవార్చుకొవాలని,దళితుల ఆభ్యనతికి రౌతు రమేష్ కృషి మరువలేనిదని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.సోమవారంనాడు ఎర్రగట్టు గుట్ట సమీపంలోని బాలాజి గార్డెన్ లో డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్ విద్యుత్ ఉద్యోగానికి పదవి విరమణ,సన్మాన సభ జరిగింది. ఈ సభ కు ముఖ్యాఅధిదిగా హాజరైన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య రౌతు రమేష్, ప్రమీల దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తరతరాలుగా బానిసత్వం లో మునిగిపొయిన ఎస్సీఎస్టీ ల విముక్తికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఅర్ అంబేద్కర్ జీవితాంతం పొరాటంచేశారన్నారు.ప్రశ్నించే తత్వం లేకపొతే సమాజ మనుగడలేదన్నారు.చదువే సమాజ మార్పు కు దోహదం చేస్తుందన్నారు. మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్ మాట్లాడుతూ సామాన్య కుటుంబం నుండి రౌతు రమేష్ ఎదిగివచ్చాడన్నారు. డిబిఎఫ్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్ మాట్లాడుతూ వామపక్ష భావజాలంతో విద్యార్థి ఉద్యమ నాయకుడిగా రౌతు రమేష్ జీవితం మొదలు పెట్టి జర్నలిస్ట్ గా,ఉద్యోగిగా పని చెస్తునే దళిత ఉద్యమం లో క్రియాశీల కంగా పనిచెస్తున్నాడన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు నీలాదేవి,రేణికుంట్ల ప్రవీణ్, జిల్లా శంకర్,రాముబాబు నాయక్,డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,వివిధ సంఘాల నాయకులు పాల్గోని రౌతు రమేష్ ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నమీండ్ల శ్రీనివాస్,డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, కేయూ జెఎసి చైర్మన్ డాక్టర్ మంద వీరస్వామి, జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అంకేశ్వరపు రాంచందర్ రావ్,అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు సింగారపు రవి ప్రసాద్, డిబిఎఫ్ రాష్ట్ర మహిళా నాయకురాలు బొర్ర సంపూర్ణ, జిల్లా అధ్యక్షులు కొమ్ముల కరుణాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల అనిత,జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, జిల్లా నాయకులు పసుల దాసు,దోమ కొమురయ్య,చిలువేరు స్వామి, మొగిళి,వివిధ సంఘాల నాయకులు బండి ఆశోక్,ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్వోన్నారు.



## కుత్రిమ ఇసుక అక్రమ రవాణా..

ప్రజా గొంతుక//హత్నూర సెప్టెంబరు 01//సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం లోని దౌలాపూర్ గ్రామ శివారులో గత కొంత కాలంగా అక్రమంగా ఇసుక తయారు చేస్తున్నారు.ఇసుక మాఫియా కుత్రిమ ఇసుక ను రాత్రి వేళల్లో గుట్టు చప్పుడు కాకుండా రవాణా చేస్తున్నారు. కాగ గతంలో అధికారులు ఇసుక వ్యాపారులకు పలు మార్లు హెచ్చరికలు జారి చేసిన అవేవీ పట్టనట్లు ఇసుక వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కోసాగిస్తున్నారు.ప్రభుత్వ భూములనుండి,వాగులనుండి మట్టిని సేకరించి ఫిల్టర్ల సహాయంతో ఇసుకను తయారు చేసి సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పేర్కొన్నారు.

## 30 వార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి



కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన మాజీ కౌన్సిలర్ పల్స మహాలక్ష్మి మల్సూర్ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 1) సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని 30వ వార్డులో గల కొత్త బస్టాండ్ దగ్గర నుంచి హైటెక్ బస్టాండ్ వెనుక భాగము జాతీయ రహదారికి సమీపంలో ఉన్నందున అంతర్రాష్ట్ర దొంగలు, చైన్ స్నాచింగ్ లు దొంగతనాలు ఎక్కువగా జరుగుతుండంతో కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణిలో భాగంగా సోమవారం కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరుతూ బిజెపి 30 వార్డు మాజీ కౌన్సిలర్, మాజీ బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పల్స మహాలక్ష్మి మల్సూర్ గౌడ్ ఆధ్వర్యంలోవినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఎంపీ ల్యాడ్స్ నిధుల మునిసిపాలిటీలోని శ్రీ శ్రీ నగర్-వార్డ్ లో కెమెరాల ఏర్పాటు కొరకు అంచనా 3.00 లక్షలు ఎస్సీ ఎక్స్ ఏజెన్సీ పేరు మీద ఎంపీడీవో సూర్యాపేట పేరు మీద మంజూరు చేయబడ్డాయని నేటికీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడంతో వాడు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే సంబంధిత అధికారులు వార్డు ప్రజలు ఇబ్బందుల దృష్ట్యా దృష్ట్యా సత్వరమే సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు.




## భక్తి శ్రద్దలతో గణపయ్య నిమర్జనం

శివాజీ సేన బృందం.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోశివాజీ సేన బృందం ఆధ్వర్యంలో భక్తి శ్రద్దలతో వినాయక నిమజ్జన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శివాజీ సేన బృందం మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆధ్యాత్మిక భావాలను పెంపొందించుకోవాలని సూచించారు.ప్రతి యేట శివాజీ సేన బృందం కోరిక మేరకు విగ్నేశ్వరుని ప్రతిష్టాపన ఏర్పాటు చేసుకొని ఐదు రోజులపాటు నిత్యం పూజలు అందుకొని సోమవారం రోజు అందరి సహాయంతో భక్తిశ్రద్ధలతో,ఆట పాటలతో,భజనలతో,సౌండ్ సిస్టమ్,ప్రశాంతంగా బొజ్జ గణపయ్యను గంగమ్మ ఒడిలోకి నిమజ్జనం చేయడం జరిగిందన్నారు.గణనాథుని లడ్డును 24,101 రూ"లకు కటికే నరేష్ స్వాధీన పరచుకొని సొంతం చేసుకొని స్వామి వారి దీవెనలు పొందారు.గణనాథుని కరుణాకటాక్షాలు గ్రామ ప్రజల పైన ఎల్లప్పుడూ ఉండాలని కోరినారు.ఈ కార్యక్రమంలో శివాజీ సేన బృందం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## గుంపుల చెక్‌పోస్ట్ వద్ద 10 యూరియా బస్తాల పట్టివేత...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలంలోని గుంపుల చెక్‌పోస్ట్ వద్ద నిబంధనలకు విరుద్ధంగా యూరియా రవాణా జరుగుతున్నది గుర్తించి అధికారుల బృందం చర్యలు చేపట్టింది. సుల్తానాబాద్ మండలం రైతు శ్రీనివాస్, వీణవంక మండలం వల్బాపూర్‌కు తరలిస్తున్న 10 యూరియా బస్తాలను అధికారులు పట్టుకున్నారు. ఆటో డ్రైవర్ అంజి ఈ రవాణా చేస్తుండగా పట్టుబడ్డాడు. ఈ తనిఖీలో వ్యవసాయ, రెవెన్యూ, సహకార, మార్కెట్ శాఖల సిబ్బంది కలిసి వాహనాన్ని ఆపి తనిఖీ చేసి, అక్రమంగా యూరియాను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు నిర్ధారించారు. అనంతరం వాహనం మరియు పట్టుబడిన యూరియా బస్తాలను పోలీసులకు అప్పగించి, సంబంధిత పోలీస్ స్టేషన్‌లో సీజ్ చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని యూరియాను అక్రమంగా రవాణా చేయకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని అధికారులు హెచ్చరించారు.

## ఓదెల మండలానికి యూరియా సమృద్ధిగా రైతులు ఆందోళన చెందవద్దు : వ్యవసాయ అధికారి

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలానికి రైతుల అవసరాలకు సరిపడా యూరియా దఫాలవారీగా సరఫరా అవుతోంది. ప్రతి గ్రామానికి ఒక ఎరువుల దుకాణం కేటాయించబడింది. రైతులు కేటాయించిన కేంద్రాలకే వెళ్ళి యూరియాను పొందాలని సూచిస్తున్నారు.యూరియా సరఫరా షెడ్యూల్డిసిఎంఎస్ ఇందుర్తి బాయమ్మపల్లి కేంద్రానికి గుంపుల, గూడెం, ఇందుర్తి గ్రామ రైతులు.పాక్స్ పోత్కపల్లి కేంద్రానికి పోత్కపల్లి, శానగొండ, కొమిర గ్రామ రైతులు.ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం కనగర్తి కి కనగర్తి, మడక గ్రామ రైతులు.డిసిఎంఎస్ ఓదెల అకినపల్లి రమేష్ కేంద్రానికి ఓదెల, నామ్సానిపల్లె గ్రామ రైతులు.డిసిఎంఎస్ ఓదెల తీర్థాల శ్రీనివాస్ కేంద్రానికి కొలనూర్ గ్రామ రైతులు.గత వానకాలంతో పోలిస్తే ఈ సంవత్సరం అదనంగా ఐదు వందల మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది. ఇంకా సెప్టెంబర్ లో ఐదు వందల ఇరవై మెట్రిక్ టన్నులు రావాల్సి ఉంది. కాబట్టి రైతులు అధైర్యపడకుండా అవసరాన్ని బట్టి సంబంధిత కేంద్రాల్లోనే యూరియాను పొందాలని మండల వ్యవసాయ అధికారి ఓదెల తెలిపారు.

## పంట నష్టం బాధితులకు బాసటగా ఎంఎల్ఏ మైనంపల్లి రోహిత్....



ప్రజాగొంతుక (పాపన్నపేట సెప్టెంబర్ 01)ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మెతుకు సీమ అతలాకుతలం అయింది.తాజాగా పాపన్నపేట్ మండలం గాంధారి పల్లి గ్రామంలో జరిగిన పంట నష్టాన్ని ఎంఎల్ఏ మైనంపల్లి రోహిత్ సందర్శించారు.దాదాపు 4 కిమీ.మేర ట్రాక్టర్ మీద ప్రయాణించి, పోచారం బ్యాక్ వాటర్ లో మునిగిన పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి , జరిగిన పంట నష్టానికి నష్టపరిహారం చెల్లించే విధంగా చర్య తీసుకుంటానని తెలిపారు.రైతుల ఎవరు అధైర్యపదొద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని రైతుల్లో ధైర్యం నింపారు.



## పిల్లలను కిడ్నాప్ చేస్తున్న ముఠా అరెస్ట్

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 01 (ప్రజాగొంతుక) : చిన్న పిల్లలను కిడ్నాప్ చేసి విక్రయిస్తున్న ముఠాను చందానగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. రైల్వే స్టేషన్ల వద్ద రెక్కీ నిర్వహించి పిల్లలను ముఠా కిడ్నాప్ చేస్తున్నట్లు గుర్తించారు. ఈనెల 25న లింగంపల్లి రైల్వే స్టేషన్ వద్ద రమేష్(1) అనే బాలుడు మిస్సింగ్ కేసుతో విషయం వెలుగులోకి వచ్చింది. సిసిటివి కెమెరాల ఆధారంగా నిందితుడిని చందానగర్ పోలీసులు గుర్తించారు. నిందితున్ని విచారించగా తనతో పాటు మరో ముగ్గురు ఉన్నట్టు నిందితుడు తెలిపాడు. నలుగురు నిందితులు ఒక ముఠాగా ఏర్పడి పిల్లలను కిడ్నాప్ చేస్తున్నట్లుగా నిర్ధారణ జరిగింది. ఐదేళ్లుగా పిల్లలను కిడ్నాప్ చేస్తున్నట్లు పోలీసు దర్యాప్తులో వెల్లడైంది. ముఠాను అదుపులోకి తీసుకొని నలుగురు చిన్నారులను పోలీసులు కాపాడారు.



## రూపు నారాయణపేట పద్మశాలి కుల నూతన కమిటీ ఎన్నిక...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపెద్దపల్లి జిల్లా ఓదెల మండలం రూపు నారాయణ పేట పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.నూతన కమిటీ సభ్యులుగా అధ్యక్షులు గజ్జెల్లి మొండయ్య,ఉపాధ్యక్షులు వేముల వీరేశం,కోశాధికారి గజ్జెల్లి రాజేశంను ఏకాభిప్రాయంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులు మాట్లాడుతూ కుల కట్టుబాట్లు అనాదిగా కుల పెద్దమనుషులు నిర్ణయించినటువంటి చిట్టి పాట రూపంలో డబ్బులు అన్ని ఒక కాడ చేర్చి ఎంతమంది ఎత్తుకునే వారు ఉంటారో వారు పేర్లు వివరాలు ఇచ్చి మరల ఆరు నెలలకు ఒకసారి కులస్తులందరూ వడ్డీ తో సహా అసలు తీసుకొని ఒక కాడ చేరి మరల ఎత్తుకోవడం జరుగుతుంది అన్నారు.కులం యొక్క మంచి చెడు చర్చించుకోవడం కులం యొక్క అభ్యున్నతికి కృషి పట్టుదల కుల సంక్షేమ పథకాలు విషయాలు చర్చించుకోవడం అనాదిగా మా గ్రామంలో ఆనవాయితీగా వస్తూ ఉన్నదని ఆ గొప్ప సంస్కారాన్ని కుల పెద్ద మనుషులుగా మేము కాపాడడం జరుగుతుందన్నారు.రానున్న భావితరాల పిల్లలకు కులం యొక్క కట్టుబాట్లు కుల సంఘం యొక్క గొప్పతనాన్ని తెలియపరుచుటకు దోహద పడుతుందన్నారు.కులాచారాలు కుల వృత్తులు చేస్తున్న వారిని గుర్తించి వారికి పెన్షన్ వచ్చే విధంగా కృషి చేయడం జరుగుతుంది అన్నారు.కుల కట్టు బాటుకు ఎవరు ధిక్కరించిన కులం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి అందరూ ఉండాలని అన్నారు.నూతన కమిటీకి అందరూ సహాయ సహకారాలు ఇవ్వాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా కుల పెద్ద మనుషులు,గ్రామ సర్పంచి అంకం రమేష్,గజ్జెల్లి సాయిలు,కుల సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం02 సెప్టెంబర్2025



# ప్రజాసేవలో పోతుల రాములు యాదవ్

### మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజా సేవే లక్ష్యంగా ఆర్థిక సహాయం అందిస్తూ ముందుంటున్న సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతుల రాములు యాదవ్ మరో నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు.బచ్చన్నపేట మండలం,పోచన్నపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన మార్త వెంకటమ్మ  కుటుంబాని పరామర్శించి ,మనోధైర్యాన్ని నింపి ఆర్థిక సహాయంగా  5000 రూపాయలు అందజేయడం జరిగింది .వీరి వెంట బుడిగ రామచంద్రం, నీల పాపయ్య ,రేణిగుంట సత్యనారాయణ, దత్రపులాజర్, అనిల్ కుమార్ ,మార్త రమేష్, లింగం, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం కాలేశ్వరంపై కుట్ర...

## కెసిఆర్ ను ముట్టుకుంటే అగ్నిగుండమే...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు బచ్చన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను ముట్టుకుంటే తెలంగాణ అగ్నిగుండమే అవుతుందని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం పైన కుట్ర చేస్తున్నదని, కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి నదీ జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ కుట్ర చేస్తున్నారని,బీజేపీ-కాంగ్రెస్ కలిసి చేస్తున్న ఈ కుట్రలను ఎదుర్కోవాలని, ఇది కేసీఆర్ పై చేస్తున్న కుట్ర మాత్రమే కాదని, తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి, కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే జరుగుతున్నదని,సీబీఐ కి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసేయడమేనని, నిన్నటిదాకా సీబీఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చాడని,దీని వెనుక ఉన్న శక్తులు వాటి ఉద్దేశాలు ఏమిటో ప్రజలకు తెలియజెప్పాలని,ఇది ఖచ్చితంగా కాంగ్రెస్ ,బీజేపీ ఆడుతున్న నాటకమని,కాంగ్రెస్ పార్టీ సీబీఐకి ఇచ్చినా, ఏ ఏజెన్సీకి ఇచ్చినా, భయపడేది లేదని,కేంద్రంతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ఎదుర్కొంటామని,బెదిరింపులు, కేసులు మా పార్టీకి కొత్తేమీ కాదని,తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్ని పోరాటాలైన, త్యాగాలైనా చేస్తామని  వివరించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి ,ఈదులకంటి ప్రతాపరెడ్డి, కృష్ణంరాజు, దూడల కనకయ్య గౌడ్, సిద్ధిరాం రెడ్డి, మూసిని రాజు, శివకుమార్ గౌడ్, ఉమ్మెత్తుల మల్లారెడ్డి, కొప్పరపు సిద్ధారెడ్డి, వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, గంధమల నరేందర్, హరి ప్రసాద్, గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనమైన పూజలతో నిమజ్జనానికి బయలుదేరిన వినాయకుడు

ప్రజా గొంతుక బాచుపల్లి మొదటి రోజు ఘనంగా పూజలు ,రెండవ రోజురెడ్డి భజన కార్యక్రమం ,మూడవరోజు చిన్నపిల్లలతో పాట పోటీలతోపాటు బహుమతులు అందజేత, నాలుగవ రోజు  ఘనంగా అన్నదాన కార్యక్రమం ,ఐదవ రోజు స్వామివారిని కదిలించి ఆరవ రోజు ఘనంగా నిమర్జనం కార్యక్రమం నిర్వహించారు.క్రాంతి నగర్ కాలనీలో  గణేషుడు అసోసియేషన్ ప్రెసిడెంట్  పెల్లి మెల్లి సురేష్ ,వైస్ ప్రెసిడెంట్ శివ గణేష్ ఆధ్వర్యంలో జరిగిన వేలం పాటలో పరిటాల యువసేన బాచుపల్లి నందిగామ వినోద్ ముదిరాజ్  పెద్ద లడ్డు 1,16000, చిన్న లడ్డు ,బాబి నాయుడు34000కు దక్కించుకున్నారు. ముఖ్య అతిథులు వచ్చినవారు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలను హనుమంత్ రెడ్డి ,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ రాజశేఖర్ రెడ్డి ,వైస్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి ,ప్రధాన కార్యదర్శి నవీన్ ,క్రాంతి నగర్ కాలనీ వైస్ చైర్మన్ జీవీ రెడ్డి ,కొలన్ వీరేందర్ రెడ్డి ,కొలన్ బాల్ రెడ్డి,కులం జీవన్ రెడ్డి,కొలన్ శ్రీనివాస్ రెడ్డి,ప్రజా వాయిస్ సీఈవో మేనం శ్యామ్, ప్రజా వాయిస్ వెంకట్ రెడ్డి, మల్లంపేట్  మాజీ కౌన్సిలర్  మాదాస్ వెంకటేశం 2008 సంవత్సరం నుండి గణేష్ ఉత్సవాలని యువతతో ముందుండి నడిపిస్తున్న మల్లంపేట్ మాజీ సర్పంచ్ శాంతా మోహన్ రెడ్డి ,క్రాంతి నగర్ కాలనీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల సహకారంతో ఘనంగా నిర్వహించారు.





